ప్రజాశక్తి

మంగళవారం 6 ఫిబ్రవరి 2024 8 పేజీలు

గుంటూరు

పల్నాడు

డబ్బు కట్టు.. పోస్టు పట్టు..

- ఎయిడెడ్ టీచర్ పోస్టుల భర్తీలో అవకతవకలు
- ఒక్క టీచర్ పోస్టుకు రూ.15-20 లక్షలు
- సమగ్ర విచారణకు సర్వత్రా డిమాండ్

ప్రజాశక్తి-గుంటూరు

ఇటీవల పలు ఎయిడెడ్ పాఠశాలల్లో టీచర్ పోస్టుల భర్తీకి చేపడుతున్న నియామక ప్రక్రియలో అవకతవకలు చోటు చేసుకున్నాయని పెద్ద ఎత్తున ఆరోపణలు వినిపిస్తున్నాయి. నిబంధనలు పాటించకుండా నియామకాలు చేపడుతున్నారని, అభ్యర్థులతో ముందుగానే బేరసారాలు కుదుర్చుకొని గుట్టుగా భర్తీ ప్రక్రియ పూర్తి చేస్తున్నారని విమర్శలు వస్తున్నాయి. ఒక్కొక్క పోస్టుకు రూ.15 లక్షల నుండి రూ.25 లక్షల వరకూ చేతులు మారినట్లు ప్రచారమవుతోంది. గుంటూరు నగరంలోని ఓ పాఠశాలలో నియామకాల్లో అక్రమాలు జరిగినట్లు స్థానిక కార్పొరేటర్ సైతం స్పందనలో ఫిర్యాదు చేశారు. దీంతో ఎయిడెడ్ టీచర్ పోస్టుల భర్తీపై సమగ్ర విచారణ జరిపించాలని డిమాండ్ పెద్ద ఎత్తున వినిపిస్తోంది.

2006లో ఎయిడెడ్ పోస్టుల భర్తీపై అప్పటి ప్రభుత్వం బ్యాన్ విధించింది. ఫలితంగా అప్పటి నుండి ఎయిడెడ్ విద్యా సంస్థల్లో విద్యార్థుల సంఖ్య తగ్గుతూ వచ్చింది. ఆ తర్వాత వచ్చిన ప్రభుత్వాలు పోస్టుల భర్తీపై దృష్టి పెట్టలేదు. అయితే వైసిపి ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత ఎయిడెడ్ విద్యా సంస్థలను నడపలేని వారు ప్రభుత్వంలో విలీనం చేయాలని ఉత్తర్వులు ఇవ్వటం, కొందరు విలీనం చేయటం తెలిసిందే. అయితే ప్రభుత్వ ఉత్తర్వులపై ఆ సమయంలో కొందరు ఎయిడెడ్ యాజమాన్యాలు కోర్టును ఆశ్రయించటంతో కోర్టు వారికి అనుకూలంగా తీర్పునిచ్చింది. విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా కొత్త పోస్టుల మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని ఆదేశించింది. దీంతో ప్రభుత్వం కూడా పోస్టుల భర్తీకి అనుమతిచ్చింది. జిల్లాలోనూ అనేక ఎయిడెడ్ పాఠశాలల్లో పోస్టుల భర్తీకి అనుమతులు వచ్చాయి. ఈ విషయాన్ని అధికారులు, యాజామాన్యాలు గోప్యంగా ఉంచి, నియామకాలు చేపట్టారని ఆరోపణలు వస్తున్నాయి. ప్రభుత్వ ఉత్తర్వులు వచ్చిన వెంటనే అభ్యర్థులతో బేరసారాలు కుదుర్చుకొని వారికే పోస్టులు కట్టబెట్టారనే విమర్శలున్నాయి. ఈ వ్యవహారంలో విద్యాశాఖ అధికారులు, యాజమాన్యాలు కుమ్మక్కయ్యారని విద్యాశాఖలో పెద్ద ఎత్తున ప్రచారం జరుగుతుంది.

ఇటీవల లక్ష్మీపురంలోని ఓ పాఠశాలలో చేపట్టిన నియామకాలపై ఆరోపణలు వచ్చాయి. తాజాగా గుంటూరు తూర్పునియోజకవర్గం, సీతానగరంలోని ఓ ప్రాథమికోన్నత పాఠశాలలో చేపట్టిన పోస్టుల భర్తీపై విమర్శలు వస్తున్నాయి. సదరు పాఠశాలలో విద్యార్థుల సంఖ్య తక్కువగా ఉందని, మౌలిక సదుపాయాలు లేవని, అయినా కొత్త పోస్టులు మంజూరు చేశారని, దీనిపై సమగ్ర విచారణ చేపట్టాలని స్థానిక అధికార పార్టీ కార్పొరేటర్ స్పందనలో ఫిర్యాదు చేశారు. కాగా కొన్ని పాఠశాలల్లో పిల్లలు లేకపోయినా సరైన నివేదికలు లేకుండానే పోస్టులు మంజూరు చేశారనే విమర్శలు వస్తున్నాయి.

ఇదిలా ఉంటే అధికారులకు ముడుపులిచ్చిన ఫైళ్లు వేగంగా కదులుతున్నాయని, లేదంటే నాన్చి

▶ 2లో

సమావేశంలో మాట్లాడుతున్న జాయింట్ కలెక్టర్ రాజకుమారి

ఇంటర్ పరీక్షలకు పకడ్బందీ ఏర్పాట్లు

అధికారులతో జేసీ సమీక్ష

ప్రజాశక్తి-గుంటూరు

వచ్చేనెల 1వ తేది నుండి 20వ తేది వరకు జరిగే ఇంటర్మీడియట్ పరీక్షలను ప్రశాంతంగా, పకడ్బందిగా నిర్వహించాలని అధికారులను జిల్లా సంయుక్త కలెక్టర్ జి.రాజకుమారి ఆదేశించారు. ఇంటర్ పరీక్షల ఏర్పాట్లపై జిల్లా కోఆర్డినేషన్ కమిటీ సమావేశం కలెక్టరేట్‌లో సోమవారం నిర్వహించారు. జెసి మాట్లాడుతూ ఈనెల 11వ తేది నుండి 20వ తేదీ వరకూ ఇంటర్ రెండవ

▶ 2లో

పోలీస్‌స్టేషన్ ఎదుట మృతదేహంతో రాస్తారోకో

ప్రజాశక్తి - చేబ్రోలు

రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన ఘటనలో న్యాయం కోసం మృతుని బంధువులు ఆందోళన చేపట్టారు. చేబ్రోలులోని పోలీస్‌స్టేషన్ ఎదుట రహదారిపై సోమవారం ధర్నా చేశారు. బాపట్ల జిల్లా చుండూరు మండలం మోదుకూరుకు చెందిన చల్లపల్లి విజయ్ (24) ద్విచక్ర వాహనంపై ఆదివారం వస్తుండగా చేబ్రోలులోని ప్రభుత్వ డిగ్రీ కాలేజీ సమీపంలో కారు ఢీకొట్టింది. కిందపడిన విజయ్ పైనుండి లారీ వెళ్లడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. అయితే ఈ ఘటనలో తమకు న్యాయం

▶ 2లో

విషపు టీ తాగిన ఘటనలో మరో కుమారుడు మృతి

వార్త మెయిన్‌లో

సిఎం వస్తున్నారనే సమాచారంతో సీడ్ యాక్సెస్ రోడ్డుపై వాహనాలను నిలిపివేసిన పోలీసులు

రాజధానిలో మోహరించిన పోలీసులు

అసెంబ్లీ సమావేశాల నేపథ్యంలో పటిష్ట భద్రత - దీక్షా శిబిరాల వద్ద నిఘా

ప్రజాశక్తి - తుళ్లూరు

సోమవారం నుంచి మొదలైన అసెంబ్లీ సమావేశాల దృష్ట్యా పోలీసులు పటిష్ట భద్రత చర్యలు చేపట్టారు. సుమారు మూడువేల మంది పోలీసులతో అసెంబ్లీ, పరిసర ప్రాంతాల్లో పోలీసులు భద్రతా చర్యలు తీసుకున్నారు. అసెంబ్లీకి దారితీసే ప్రధాన మార్గాల్లో బారికేడ్లను ఏర్పాటు చేశారు. వాహనదారులను, రోడ్డుపై వెళుతున్న వారిని సైతం తనిఖీలు

▶ 2లో

4 లైన్లు.. 14 ఏళ్లు..!

- ప్రభుత్వాలు మారుతున్న పూర్తవ్వని పనులు
- గుంతలమయమైన రహదార్లతో ప్రజల అవస్థలు వర్ణనాతీతం
- నాలుగున్నరేళ్లుగా మరమ్మతులకూ నోచుకోని వైనం

ప్రధాన రోడ్లు చిద్రమైపోయాయి. నాలుగున్నరేళ్ల వైసిపి పాలనలో ఏ ఒక్క రోడ్డుకూడా మరమ్మతులకుగాని, నిర్మాణానికి గాని నోచుకోలేదంటే అతిశయోక్తి కాదేమో. దీనికి తోడు ఎంతో ప్రాధాన్యత కలిగిన నాలుగులైన్ల రోడ్డు పూర్తి చేసేందుకు అధికారులకుగాని, ప్రజాప్రతినిధులకు గాని మనసు రాలేదు. తెనాలి-మంగళగిరికి రోడ్డు బ్రహ్మండంగా నిర్మిస్తామని హామీ ఇచ్చిన ఎమ్మెల్యే కొత్తగా రోడ్డు నిర్మించపోతే మానే... కనీసం గత ప్రభుత్వాల్లో నిర్మాణం చేపట్టిన నాలుగు లైన్న రోడ్డు కూడా పూర్తిచేయలేకపోయారు. దుర్భరంగా ఉన్న రోడ్లతో జనం అవస్థ పడుతున్నా ప్రభుత్వానికి చీమకుట్టినట్టయినా లేదు.

ప్రజాశక్తి-తెనాలి

నాలుగు లైన్ల రోడ్డు నిర్మాణానికి గ్రహణం వీడటంలేదు. దాదాపు 14 ఏళ్ల క్రితం తెనాలి-చందోలు మార్గంలో పెదరావూరు నుంచి ఆటోనగర్ వరకూ నాలుగు లైన్ల రోడ్డు నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. అప్పటి ఎమ్మెల్యే నాదెండ్ల మనోహర్ హయాంలో ప్రారంభించిన రోడ్డు నిర్మాణంలో భాగంగా పెదరావూరు నుంచి తెనాలి ఆర్టీసీ బస్టాండ్ వరకూ తూర్పు, పడమర కాల్వలకు రీటెయినింగ్ వాల్స్ నిర్మించి, రోడ్డు నిర్మాణం

▶ 2లో

రైతుకు రుణమివ్వడానికి లంచం

ప్రజాశక్తి - గుంటూరు జిల్లాప్రతినిధి : రైతుకు రుణం మంజూరు కోసం రూ.40 వేలు లంచం తీసుకుంటూ వట్టిచెరుకూరు మండలం ముట్లూరు సొసైటీ సెక్రటరీ ప్రభాకర్ ఏసీబీకి సోమవారం పట్టుబడ్డారు. రుణం కోసం వెళ్లిన రైతు ఎనుముల బాలస్వామి నుంచి లంచం డిమాండ్ చేయగా ఆయన ఏసీబీని ఆశ్రయించారు. ప్రభాకర్ అవినీతిపై సొసైటీ కార్యాలయంలోనూ విచారణ జరుగుతోంది.

ఇంటర్ పరీక్షలకు పకడ్బదీ ఏర్పాట్లు

(మొదటి పేజీ తరువాయి)

సంవత్సరం ప్రాక్టికల్స్ పరీక్షలకు 113 పరీక్షా కేంద్రాలలో 24,334 మంది అభ్యర్థులు హాజరవుతారన్నారు. 5 నుండి 20వ తేదీ వరకూ మూడు దఫాలుగా ఒకేషనల్ ప్రాక్టికల్స్ పరీక్షలకు 2,042 మంది హాజరు అవుతారన్నారు. పరీక్షలు ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు, మధ్యాహ్నం 2 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు జరుగుతాయని చెప్పారు. ఏ కాలేజీకి సంబంధించి ఆ కాలేజీలోనే ప్రాక్టికల్ పరీక్షలు నిర్వహిస్తారని, థియరీ పరీక్షలకు జంబ్లింగ్ విధానం వుంటుందని తెలిపారు. పరీక్షల నిర్వహణలో భాగంగా జిల్లాలో నాలుగు ఫ్లైయింగ్ స్క్వాడ్స్‌లు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ప్రశ్నాపత్రాన్ని ఆన్‌లైన్‌లో డౌన్‌లోడ్ చేసి, పరీక్షా కేంద్రాల్లో అభ్యర్థులకు ఇస్తామన్నారు.

వేసవి నేపథ్యంలో విద్యుత్ అంతరాయం లేకుండా చూడాలని సంబంధిత అధికారులకు సూచించారు. పరీక్షా కేంద్రాల్లో సరైన గాలి, వెలుతురు ఉండేటట్లు చూడాలన్నారు. పరీక్షా కేంద్రాలలో ఫస్ట్ ఎయిడ్, ఒఆర్ఎస్ ప్యాకెట్లు అందించేందుకు అవసరమైన ఏర్పాట్లను వైద్య శాఖాధికారులు చేపట్టాలన్నారు. పరీక్షా కేంద్రాల వద్ద పోలీసుల బందోబస్తు నిర్వహించాలని సూచించారు. పరీక్షా కేంద్రాల వద్ద శానిటేషన్ పకడ్బందిగా చేపట్టాలని పంచాయతీ, మున్సిపల్ శాఖాధికారులకు సూచించారు. పరీక్షా కేంద్రాలకు సమీపంలో జిరాక్స్ షాపులు, పరీక్షా కేంద్రాల్లో జిరాక్స్ మిషన్లు వాడకుండా చూడాలన్నారు. పరీక్షా కేంద్రాల్లో సీసీటీవీ కెమెరాలు ఏర్పాటు చేయాలన్నారు. గోడ గడియారం ఏర్పాటు చేయాలన్నారు. సమావేశంలో ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ బోర్డు ఆర్ఐఒ, జి.కె.జుబేర్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు లక్ష్మీకుమారి, కె.స్వాతి, రవీంద్రరావు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

పోలీస్‌స్టేషన్ ఎదుట మృతదేహంతో రాస్తారోకో

(మొదటి పేజీ తరువాయి)

జరగలేదని మృతుని కుటుంబీకులు, బంధువులు విజయ్ మృతదేహంతో ధర్నాకు దిగారు. ఈ క్రమంలో పోలీసులతో తీవ్ర వాగ్వాదమైంది. పొన్నూరు రూరల్, పట్టణ సిఐలు కోటేశ్వరరావు, భాస్కర్, ఎస్ఐ గిరిబాబు, తహశీల్దార్ కెవి గోపాలకృష్ణ అక్కడికి చేరుకున్నారు. ఆందోళనకారులతో మాట్లాడారు. అధికారులుగా తాము చేయగలిగినంత వరకూ చేస్తామని సర్దిచెప్పడంతో ఆందోళనను విరమించారు.

రాజధానిలో మోహరించిన పోలీసులు

(మొదటి పేజీ తరువాయి)

చేశారు. తుళ్లూరు, వెలగపూడి, మందడం, వెంకటపాలెం రైతు దీక్షా శిబిరాల వద్ద పెద్ద ఎత్తున పోలీసులు మోహరించారు. రైతులు, మహిళల కదలికలపై నిఘా ఉంచారు. ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి కాన్వాయ్ సీడ్ యాక్సెస్ రోడ్డు నుంచి మందడం పంచాయతీ కార్యాలయం మీదుగా సచివాలయానికి చేరుకుంది. దీంతో ఆ మార్గంలో పోలీసులు పెద్ద సంఖ్యలో మోహరించారు. ముఖ్యమంత్రికి వ్యతిరేకంగా రైతులు, మహిళలు నినాదాలు చేస్తారనే ఉద్దేశంలో మందడం రైతు దీక్షా శిబిరం వద్ద పోలీసులు పెద్ద సంఖ్యలో పహారా కాశారు. దీక్షా శిబిరం నుంచి రోడ్డు పైకి ఎవరూ రావడానికి వీలు లేదని హెచ్చరించారు. అయినా రైతులు, మహిళలు ఖాతరు చేయలేదు. ముఖ్యమంత్రి దీక్షా శిబిరం వద్దకు వచ్చే సమయంలో రైతులు, మహిళలు ఒక్కసారిగా రోడ్డు పైకి వచ్చేందుకు యత్నించారు. పోలీసులు అప్రమత్తమై తాళ్లను అడ్డుగా పెట్టి వారిని నిలువరించారు. తాము శాంతియుతంగా ఆందోళన చేస్తుంటే ప్రభుత్వం పోలీసు బలగాలతో అణచివేయాలని చూస్తోందని రైతులు,మహిళలు విమర్శించారు.

డబ్బు కట్టు.. పోస్టు పట్టు..

(మొదటి పేజీ తరువాయి)

పెడుతున్నారనే సమాచారం. పల్నాడు జిల్లాలో అమరావతిలోని ఒక పాఠశాల, గుంటూరు నల్లచెరువులోని ఒక పాఠశాలలో పోస్టుల భర్తీకి సంబంధించి ఒకేసారి ఉన్నతాధికారుల నుండి వచ్చిన ఉత్తర్వులను అనుసరించి అమరావతిలోని పాఠశాలలో భర్తీ ప్రక్రియను పూర్తి చేయగా గుంటూరులో మాత్రం పెండింగ్‌లో ఉన్నట్లు తెలిసింది. ఈ మొత్తం వ్యవహారంలో అక్రమాలు జరిగినట్లు పెద్ద ఎత్తున ఆరోపణలు వస్తున్న నేపథ్యంలో ఉన్నతాధికారులు స్పందించి సమగ్ర విచారణ జరిపించాలని, నిబంధనలకు అనుగుణంగా నియామకాలు చేపట్టాలనే డిమాండ్ వస్తోంది.

4 లైన్లు.. 14 ఏళ్లు..!

అసంపూర్తిగా నిలిచిన నాలుగులైన్ల రోడ్డు, నందివెలుగు-గుంటూరు రోడ్డు దుస్థితి (ఇన్‌సెట్)

ఆటోనగర్ నుంచి విస్సార్ వరకూ అసంపూర్తిగా రీటెయినింగ్ వాల్స్

(మొదటి పేజీ తరువాయి)

మాత్రం వైకుఠపురం వరకూ పూర్తి చేయగలిగారు. అక్కడి నుంచి బస్టాండ్ వరకూ కొంత మేర నిర్మాణం సాగింది. ఈలోగా 2014 ఎన్నికలు రావటంతో తదుపరి టిడిపి అధికారంలోకి రావటం, ఎమ్మెల్యేగా గెలుపొందిన ఆలపాటి రాజేంద్రప్రసాద్ అంచనాలను పెంపు చేసి, దాదాపు విస్సార్ కళాశాల వరకూ రీటెయినింగ్ వాల్స్, రోడ్డు నిర్మాణాన్ని, పూర్తి చేశారు. అక్కడి నుంచి తెనాలి విజయవాడ మార్గంలో ఎడమవైపు రోడ్డును కఠెవరం వరకూ పూర్తి చేశారు. కాగా కుడివైపు రోడ్డు నిర్మాణం, రీటెయినింగ్ వాల్స్ నిర్మాణం నిలిచిపోయింది.

2019లో వైసిపి అధికారంలోకి రాగా ఎమ్మెల్యేగా అన్నాబత్తుని శివకుమార్ గెలుపొందారు. అధికారంలోకి వచ్చిన నాలుగున్నరేళ్లలో కఠెవరం నుంచి ఆటోనగర్ వరకూ ఎడమవైపు రోడ్డును మాత్రం పూర్తి చేయగలిగారు. విస్సార్ కళాశాల నుంచి ఆటోనగర్ వరకూ డివైడర్లను నిర్మించారు. రీటెయినింగ్ వాల్స్ పనులు రెండు మూడు సార్లు ప్రారంభించి, నిలిపివేశారు. డివైడర్లను ఏర్పాటు చేసి రోడ్డు వేయకుండా వదిలేశారు. దీంతో సోమసుందరపాలెం వద్ద, కఠెవరం-విఎస్సార్ కళాశాల మధ్య రోడ్డు పూర్తిగా దెబ్బతింది. ద్విచక్రవాహనాలు సైతం కదల్లేని పరిస్థితి నెలకొంది. కనీస ప్యాచ్‌వర్క్ కూడా చేపట్టకుండా వదిలేయటంతో ద్విచక్రవాహన చోదకులు నిత్యం ప్రమాదాల బారిన పడుతున్నారు. ఆటోలు, కార్ల పరిస్థితి చెప్పనవసరం లేదు. మూడు ప్రభుత్వాలు మారినా ప్రధానమైన నాలుగు లైన్ల రోడ్డు పూర్తికాకపోవటంపై సర్వత్రా విమర్శలు వస్తున్నాయి. ముఖ్యంగా వైసిపి హయాంలో రోడ్లు తీవ్ర నిర్లక్ష్యానికి గురయ్యాయి.

నిధులు మంజూరైనా నిర్మాణం లేదు

రోడ్ల నిర్మాణంలో ఎమ్మెల్యే ఇచ్చిన హామీలను నిలబెట్టుకోలేకపోయారు. నాలుగు లైన్ల రోడ్డు పూర్తి చేయకపోగా, తెనాలి-మంగళగిరి రోడ్డు నిర్మిస్తామని చెప్పిన మాటలు హామీలకే పరిమితమయ్యాయి. కనీసం మరమ్మతులకు, ప్యాచ్ వర్కులకు నిధులు మంజూరైనా ఆ పనులు కూడా చేయించలేదు. ఈ మార్గంలో నందివెలుగు-దుగ్గిరాల రోడ్డు ప్యాచ్ వర్కుకు రూ.3.20 కోట్లు మంజూరైనా పనులు చేయటానికి కాంట్రాక్టర్లు ముందుకు రాలేదు. నందివెలుగు గుంటూరు రోడ్డు మరమ్మతులకు కూడా దాదాపు రూ.మూడు కోట్లకు పైగా మంజూరయ్యాయి. అయినా ఆ రోడ్డు నిర్మాణం కూడా జరగలేదు. ఫలితంగా నందివెలుగు-గుంటూరు రోడ్డు, నందివెలుగు-దుగ్గిరాల రోడ్ల పరిస్థితి దుర్భరంగా ఉంది. పనులు చేసేందుకు కాంట్రాక్టర్లు ముందుకు రావటంలేదని అధికారులే చెబుతుండడం గమనార్హం.

ప్రమాదకరంగా డివైడర్లు

నాలుగు లైన్ల రోడ్డు విస్తరణలో భాగంగా బస్టాండ్ నుంచి ఆటోనగర్ వరకూ నిర్మించిన డివైడర్లు ప్రమాద కరంగా ఉన్నాయి. ప్రయాణీకులకు కనిపించే విధంగా వాటికి కనీసం పెయింట్ కూడా వేయలేదు. డివైడర్లు ప్రారంభయ్యే దగ్గర, ముగిసే దగ్గర అవి కనిపించేలా రేడియం స్టిక్కర్లు కూడా ఏర్పాటు చేయలేదు. దీంతో డివైడర్లు రాత్రి వేళల్లో కనిపించక లారీలు వాటి మీదకు ఎక్కేయటం, కార్లు ఢీకొని ప్రమాదాల బారిన పడుతున్న సందర్భాలు అనేకం. గతంలో ఇదే విషయాన్ని ట్రాఫిక్ అడ్వయిజరీ కమిటీ సమావేశంలో చర్చకు రావటంతో, తక్షణమే డివైడర్లు కనిపించే విదంగా పెయింట్ వేసి, రేడియం స్టిక్కర్లను అంటించాలని అధికారులను ఎమ్మెల్యే ఆదేశించారు. ఆయినా ఏమాత్రం ప్రయోజనం లేదు. ఇప్పటికైనా రోడ్డు నిర్మాణాన్ని పూర్తిచేయాలని, డివైడర్ల కారణంగా జరుగుతున్న ప్రమాదాలను అరికట్టాలను ప్రయాణీకులు కోరుతున్నారు.

జెఎన్‌టియులో తరగతి గదులు ప్రారంభం

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన విద్యను అందించడం ద్వారా యువతలో సామర్థ్యం పెరుగుతుందని, విద్యకు వైసిపి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యమిస్తోందని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ అన్నారు. నరసరావుపేట మండలంలోని కాకాని పరిధిలోని జేఎన్టీయూ కళాశాలలో రూ.81 కోట్లతో నిర్మించిన ఆదనవు తరగతి గదుల 2వ బ్లాక్‌ను, కళాశాల కార్యనిర్వాహక కార్యాలయాన్ని, సిమెంట్ రోడ్లను జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావు, ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డితో కలిసి ప్రారంభించారు. విద్యారంగంలో చేపట్టిన సంస్కరణలపై మంత్రులు ప్రసంగించగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నేటి నుండి కళాశాల పూర్తిస్థాయిలో అందులో అందుబాటులోకి రావడంతో తన కృషి ఫలించిందన్నారు. ప్రస్తుతం కళాశాలలో 1300 మంది చదువుకుంటున్నారన్నారు. మరో 2 నెలల్లో హాస్టల్‌ను నిర్మిస్తామన్నారు. కార్యక్రమంలో గుంటూరు నగర మేయర్ నాగటి మనోహర్ నాయుడు, ట్రైనీ కలెక్టర్ కల్పశ్రీ, పుడా చైర్మన్ మిట్టపల్లి రమేష్, ఎన్ఇసి కళాశాల చైర్మన్ మిట్టపల్లి కోటేశ్వరరావు, ఎంపిపి ఎం.శ్రీనివాసరావు, జెడ్‌పిటిసి పి.చిట్టిబాబు, అధికారులు, ప్రజాప్రతినిధులు, కాలేజీ అధ్యాపకులు పాల్గొన్నారు.

మహిళల అభ్యున్నతి, సాధికారతే ధ్యేయం : కలెక్టర్

ప్రజాశక్తి - తుళ్లూరు

మహిళల అభ్యున్నతి, సాధికారితే ధ్యేయంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నారని జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్ రెడ్డి అన్నారు. సోమవారం సాయంత్రం స్థానిక మేరిమాత హైస్కూల్ అవరణలో జరిగిన వైఎస్సార్ ఆసరా 4వ విడత సంబరాల కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఎం వేణుగోపాల్ రెడ్డి, ప్రత్తిపాడు ఎమ్మెల్యే ఎం.సుచరిత పాల్గొన్నారు. కలెక్టర్ మాట్లాడుతూ వైఎస్సార్ ఆసరా పథకం ద్వారా జిల్లాలో 2,86,000 మంది మహిళలకు రూ.987 కోట్లు లబ్ధి చేకూరందని చెప్పారు. ఎమ్మెల్యే సుచరిత మాట్లాడుతూ తుళ్లూరు మండలంలో 1063 డ్వాక్ర సంఘాల్లోని 10,587 మంది సభ్యులకు వైఎస్సార్ ఆసరా నాలుగో విడతలో రూ.10.16 కోట్లు జమ చేస్తున్నారన్నారు. ఈ మేరకు మెగా చెక్కును అందించారు.

ఆలస్యంపై మహిళలు ఆగ్రహం

కలెక్టర్, ఎమ్మెల్యే ప్రసంగాలు ముగియగానే మహిళలు సభ నుంచి ఇంటి దారిపట్టారు. ఎపిఎం చిన వీరయ్య 'దయచేసి ఎవరూ వెళ్ళకండి.. ఆసరా చెక్కుల పంపిణీ ఉంది' అని పదేపదే చెప్పినా మహిళలు వినిపించుకోలేదు. సభ కోసమని మధ్యాహ్నం 2 గంటలకు తీసుకొచ్చారు.. 5 గంటలకు పెట్టారు.. బయటికి వెళ్లకుండా గేట్లకు తాళాలు వేశారు.. అని పలువురు మండిపడ్డారు.

ఆరోగ్య కేంద్రానికి ప్రపంచబ్యాంకు బృందం

ప్రజాశక్తి - మంగళగిరి

స్థానిక గణపతి నగర్‌లోని ఇందిరానగర్ అర్బన్ వైయస్సార్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని వరల్డ్ బ్యాంక్ టీం సోమవారం సందర్శించింది. వైద్య సేవల వివరాలను హెల్త్ సెంటర్ వైద్యాధికారి డాక్టర్ పి.అనూష వివరించారు. బృందంలో మినిస్ట్రీ ఆఫ్ హెల్త్ అండ్ వెల్ఫేర్ విభాగం తరపున షాహిద్ అలీ వర్సీ, ఎన్‌హెచ్‌ఎస్‌ఆర్‌సి తరపున డాక్టర్ అర్పిత అమిన్, వరల్డ్ బ్యాంక్ ప్రతినిధి షీనా చబ్రా, డాక్టర్ గురురాజేష్ ఉన్నారు.

డీఎస్పీగా రవికాంత్ బాధ్యతల స్వీకరణ

ప్రజాశక్తి - మంగళగిరి

మంగళగిరి నార్త్ సబ్ డివిజన్ నూతన డీఎస్పీగా సిహెచ్ రవికాంత్ విధులు చేపట్టారు. ఈయన గతంలో ఆయన విజయవాడ నగర డీఎస్పీగా పని చేస్తూ బదిలీపై వచ్చారు. ఈ సందర్భంగా ఆయనను మంగళగిరి, తాడేపల్లి, పెదకాకాని పోలీస్ అధికారులు, సిబ్బంది కలిసి స్వాగతం పలికి శుభాకాంక్షలు తెలిపారు.

కన్నతల్లి పట్ల కర్కశం

ప్రజాశక్తి-తాడేపల్లి : కన్న కొడుకు కర్కశంగా వ్యవహరించిన ఘటన సోమవారం తాడేపల్లి పట్టణంలోని నులకపేటలో చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం... నులక పేటలో రమా అనే వృద్ధురాలు తనకున్న కొద్దిపాటి ఇంట్లో నివసిస్తోంది. సోమవారం మద్యం సేవించి వచ్చిన కుమారుడు, తల్లి అని కూడా చూడకుండా ఇంటికి తాళం వేస దారుణంగా హింసించాడు. సంబంధిత అధికారులు కల్పించుకుని ఆమెకు న్యాయం చేయాలని కోరుతున్నారు.

మిర్చి నిల్వలు

		బ్యాగులు
మిర్చి దిగుమతి	:	98,671
మిర్చి ఎగుమతి	:	88,652
మిర్చి నిల్వ	:	80,882

మిర్చి ధరలు

	రూపాయలలో
334	8,000 - 19,000
నెం.5	13,300 - 18,000
273	12,500 - 16,500
341	11,500 - 19,000
సూపర్ 10	17,000 -17,000
	నాన్ ఎసి
తేజ	9,000 - 21,000
బడిగి	10,500 - 18,500
దేవనూరు డీలక్స్	10,500 - 20,500
తాలుకాయలు	5,000 - 12,000

'జోసిల్'లో ఎన్‌డిఆర్‌ఎఫ్ మాక్‌డ్రిల్

ప్రజాశక్తి - మేడికొండూరు

మండలంలోని డోకిపర్రు జోసిల్ కం పెనీలో సోమవారము ముందస్తు ప్రమాద నియంత్రణ మాక్ డ్రిల్ జరిగింది. కెమికల్ డిజాస్టర్‌పై జిల్లా కలెక్టర్ వేణుగోపాల్ రెడ్డి ఆదేశాల మేరకు డిప్యూటీ ఇన్స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ అధికారి శివకుమార్ రెడ్డి ఆధ్వ ర్యంలో ఎన్.డి.ఆర్.ఎఫ్ బృందాలు మాక్ డ్రిల్ నిర్వహించారు. అత్యవసర పరిస్థితిని ఎలా అధిగమించాలో అనే విషయం మీద పలు రకాల అంశాలకు ముందస్తు నియం త్రణ అవగాహన ప్రయోగపూర్వకంగా చేశారు. కార్య క్రమంలో జిల్లా అగ్నిమాపక శాఖ అధికారి శ్రీధర్ బాబు, ఎన్‌డిఆర్‌ఎఫ్ కమాండెంట్ భూపేంద్ర కుమార్, భద్రతాధికారి సుజిత్ గోప్, జోష్యల్ కం పెనీ సెక్రటరీ కోటా రఘురాం, కంపెనీ ప్రొడక్ష్ మరియు వైస్సార్ రామినేని బెనర్జీ బాబు, ఎడ్లపాటి భాను ప్రసాద్, కంపెనీ సిబ్బంది, కార్మికులు పాల్గొన్నారు.

9న జాతీయ నులిపురుగుల నిర్మూలన కార్యక్రమం

ప్రజాశక్తి-గుంటూరు :జాతీయ నులిపురుగుల నిర్మూలన కార్యక్రమంలో భాగంగా ఫిబ్రవరి 9వ తేదీన ఒకటి నుండి 19 సంవత్సరాల వయస్సు గల వారందరికీ అల్బెండజోల్ మాత్రలు వంద శాతం మ్రింగించాలని జిల్లా సంయుక్త కలెక్టర్ జి.రాజకుమారి లైన్ డిపార్ట్మెంట్ అధికారులకు సూచించారు. సోమవారం కలెక్టరేట్ నులిపురుగుల నిర్మూలన కార్యక్రమంపై నిర్వహించిన జిల్లా టాస్క్ ఫోర్స్ కమిటీ సమావేశంలో జేసీ జి.రాజకుమారి, డియం అండ్ హెచ్ఓ డాక్టర్ విజయలక్ష్మి , ఆర్.బి.ఎస్.కె కో-ఆర్డినేటర్ డాక్టర్ శ్రావణబాబు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు స్వాతి , లక్ష్మీ కుమారి, రవీంద్రరావుతో కలసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జేసీ మాట్లాడుతూ ఫిబ్రవరి 9వ తేదీన అంగన్‌వాడీ, ప్రభుత్వ, ఎయిడెడ్, ప్రైవేట్ స్కూల్స్, జూనియర్ కాలేజీలోని 4,72,534 మంది అల్బెండజోల్ మాత్రలు వంద శాతం తీసుకునేటట్లు చర్యలు తీసుకోవాలన్నారు. తొలుత ఆర్‌బిఎస్‌కె కోఆర్డినేటర్ డాక్టర్ శ్రావణబాబు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా నులిపురుగుల నిర్మూలన ఆవశ్యకతపై వివరించారు.నులిపురుగుల వల్ల పిల్లల్లో రక్తహీనత, అలసటకు, నిరుత్సాహానికి గురై సరిగా చదువుపై శ్రద్ధ పెట్టలేకపోవడం వంటివి సంభవిస్తాయన్నారు. రెండు సంవత్సరాలు పైబడి 19 సంవత్సరాలలోపు వారికి ఒక టాబ్లెట్‌ను భోజనానంతరం ఒక గంట తరువాత నమిలి మ్రింగేటట్లు చేయాలని వివరించారు. సమావేశంలో పీడీ డీఆర్డీఏ హరిహరనాథ్, హౌసింగ్ ప్రాజెక్ట్ డైరెక్టర్ వేణుగోపాల్, మధుసూధనరావు తదితరులు పాల్గొన్నారు.

మద్యం సీసాలు స్వాధీనం

ప్రజాశక్తి-పొన్నూరు రూరల్

పొన్నూరు పట్టణం ఎరుకల వాడ ప్రాంతంలో మద్యం అక్రమంగా విక్రయిస్తున్న టి.ధనలక్ష్మి అనే ఆమెను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. మద్యం అక్రమంగా విక్రయిస్తున్న సమాచారం తెలుసుకున్న పోలీసులు సోమవారం ఇంటి వద్ద, రోడ్డుపై విక్రయిస్తున్న సమాచారం మేరకు సిబ్బందితో కలిసి ఆమె వద్ద నుండి ఏడు బాటిళ్లను స్వాధీనం చేసుకున్నట్లు అర్బన్ సిఐ పి. భాస్కర్ తెలిపారు.

KANAKADURGA FINANCE LIMITED

(RBI ద్వారా గుర్తింపు పొందినది)

బ్రాంచిఆఫీస్ : 6-9-18/ఎ, 1వ అంతస్తు, 9/1 అరండల్‌పేట, లిబాస్ బిల్డింగ్, ఇండస్‌ఇండ్ బ్యాంక్ ప్రక్కన, గుంటూరు. -1st ఫ్లోర్, మహావీర్‌కాలేజ్ ఎదురు, మెయిన్‌రోడ్, గుంటూరు- నల్లచెరువు. - బ్రాంచ్ ఆఫీస్ : రేపల్లె. -బ్లాక్ నెం.21, #21-241,1st ఫ్లోర్, రూరల్ పోలీస్‌స్టేషన్‌రోడ్, వినాయకుడి గుడి దగ్గర, చిలకలూరిపేట-522616. ఫోన్ :9100202258

బంగారు వేలం ప్రకటన

ఈ ప్రకటన ద్వారా ప్రజలకు తెలియజేయునది ఏమనగా ది. 24-02-2024 ఉ॥ 10-00 గం॥లకు మా బ్రాంచి ఆఫీసు నందు 551.0 గ్రాముల వస్తువులు కుదవపెట్టిన పాత బంగారం నగలు హెడ్డాఫీసు : డోర్ నెం.54-9-23, 100 అడుగుల రోడ్డు, ఆటోనగర్, విజయవాడ-7 నందు వేలం వేయబడుతున్నాయి. వేలం వేయబడుతున్న నగలు వినియోగదారులు సమయం దాటిపోయిన విడిపించు కోకుండా వదిలిపెట్టిన నగలు అప్పులు తీసుకున్న వారందరికీ మా వేలం నోటీసులు రిజిష్టర్ పోస్టుద్వారా పంపించడం జరిగింది. వేలంలో పాలోనదలచిన వారు తమ అడ్రస్ ప్రూఫ్ మరియు ఐడి ప్రూఫ్ వెంటే తీసుకొని రావాలి. సెక్యూరిటీ డిపాజిట్ మరియు టోకెన్ ఇవ్వడం అనేది కంపెనీ నిర్ణయంపై ఆధారపడి ఉంటుంది. మరిన్ని వివరాలు మరియు నియమ నిబంధనల కొరకు దయచేసి విజయవాడలో మా హెడ్డాఫీసులో సంప్రదించండి.

ఆథరైజ్డ్ ఆఫీసర్

కనకదుర్గా ఫైనాన్స్ లిమిటెడ్

H.O. : 100 అ॥ రోడ్డు, ఆటోనగర్, విజయవాడ-7.

Cell : 80088 12798

In the Court of the IIIrd Addl.District Judge & Motor Accidents Claims Tribunal, Tirupati.

I.A.NO. 29 / 2024, M.V.O.P. NO. 35 / 2023

Between

M. Kanthamma .....Petitioner / వాది

Vs

M. Yesu, S/o M. Ramulu and 2 Others

..... Respondents / ప్రతివాదులు

Notice to Respondent No.1

M. Yesu, S/o.M. Ramulu (Driver of Lorry) Residing at Mangladass Nagar, 2nd Line, Guntur Town, Guntur District.

పై తెలిపిన M.V.O.P. NO. 35 / 2023 కేసును మీ పైన వాది ఎం. కాంతమ్మ అనువారు పై తెలిపిన కోర్టునందు మోటారు యాక్సిటెంట్ క్లైమ్ ఓ.పి. కేసు వేసియున్నారు. కావున ఈ కేసు యందు 1వ ప్రతివాది అయిన ఎం. యేసు, తండ్రి, ఎం.రాములు అను మీరు మీ యొక్క హాజరు నిమిత్తము కోర్టు వారు తేది.27-02-2024 కి వాయిదా వేసియున్నారు. కావున సదరు తేదిన ఉదయం 10.30 గం॥లకు మీరు నేరు గాని లేక మీ యొక్క వకీలు ద్వారా హాజరై నీ యొక్క అభ్యంతరము తెలువుకోవలసినదిగా తెలియపరుస్తున్నాము. నీ యొక్క హాజరు లేని యెడల కోర్టు వారు మీ పై పరోక్షముగా తీర్మానించబడును.

వాయిదా తేది : 27-02-2024

పి. బాల మురళి,
వాది / పిటీషనర్ తరపు న్యాయవాది,
తిరుపతి. సెల్ : 9642301940

మహారాజశ్రీ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్‌జడ్జి తెనాలి
ఓ.యస్. 59/ 1972 ఇ.పి. 56/2020

బిట్వీన్:

అన్నపరెడ్డి శీతారావమ్మ .... డిక్రీ హోల్డర్

మరియు

మర్లిపాటి మాణిక్యమ్మ అండ్ ఇతరులు

... జడ్జిమెంట్ డెటార్స్

టు

జెడిఆర్ 2 : తమ్మా కనకమ్మ,
భర్త : సత్యనారాయణరెడ్డి, మోదుకూరు గ్రామం.

జెడిఆర్ 4 : రెడ్డిబత్తుని రత్తమ్మ,
భర్త : సుబ్బారెడ్డి, మోదుకూరు గ్రామం.

పై నెంబరు ఇ.పి.కు జెడిఆర్2 మరియు 4 వారలు కోర్టువారు పంపిన నోటీసులను బుద్ధిపూర్వకంగా త్రిప్పి పంపుచున్నందు, కోర్టువారు వారికి పేపరు పబ్లికేషన్ ద్వారా నోటీసు ఆర్డరు వేసినారు. కావున 2 మరియు 4 జెడిఆర్‌లు ది. 27-02-2024 ఉదయం 10-30 గం.లకు పై కోర్టు నందు స్వయంగా గానీ, ప్లీడరుగారి ద్వారా గానీ హాజరు కావలెను. లేనియెడల మీకు పరోక్షంగా ఇ.పి. తీర్మానించబడునని తెలియజేయడమైనది.

వాయిదా : 27-02-2024

ఎస్.బి.శివ,
డిహెచ్ఆర్ తరపు న్యాయవాది

LOSS OF PASSPORT

I, **Bade Srinivasa Rao S/o. Anjaneyulu**, age: 49 years, R/o. Tirupathi Town, Chittoor District, have lost my **Original Passport No. H9812235**, while travelling from Chilakaluripet to Guntur on 01.02.2024 at 2 PM. by Two Wheeler. If anybody found please Contact above address.

డాక్యుమెంట్ పోయినది

కృష్ణాజిల్లా, గన్నవరం మండలం, గన్నవరం గ్రామం, జంపని నాగరాజకుమారి భర్త : జంపని దుర్గశంకర్ తెలియజేయునది. గుంటూరుజిల్లా, గుంటూరు రూరల్ మండంలో గోరంట్ల పంచాయతీ పరిధిలో అన్నపూర్ణ నగర్ కాలనీలో ప్లాట్ నెం. 51కి చెందిన జంపని నాగరాజకుమారి, భర్త : జంపని దుర్గశంకర్ పేరుతో వున్న ఒరిజినల్ డాక్యుమెంట్ నెం. 3952/2008 గల దస్తావేజు జిరాక్స్ నిమిత్తం బైక్‌మీద వెళుతున్నప్పుడు నల్లపాడు ఆర్‌టిఓ ఆఫీసు సమీపంలో జారిపడి పోయినది. దొరికిన వారు ఈ క్రింది సెల్ నెంబర్‌కు తెలియజేయగలరు.

ఫోన్ : 98857 55696

మహారాజశ్రీ ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ జడ్జి వారి కోర్టులో, గుంటూరు

TRANSFER O.P. 850 / 2019

BETWEEN :

1. Movva Veera Reddy,2. Movva Rami Reddy @ Venkata Rami Reddy. ...Petitioners

AND

1.Pamaraju Mahija, 2.Manasage Surya Narayana Ramesh,3.Akella Surya Kumari, 4. Konda Ramachandra Reddy, 5. Amara Gopala Krishna Murthy, 6. Gade Ravi Shankar Reddy. ..Respondents

To,

R-1: పామరాజు మహీజా, తండ్రి. పామరాజు దుర్గాప్రసాద్.

R-2: మనసాగే సూర్యనారాయణ రమేష్, తండ్రి. శ్రీకాంత సూర్యనారాయణ, ఇరువురి నివాసం: దుర్గా సిమెంట్ వర్క్స్, దాచేపల్లి,దాచేపల్లి(మం), పల్నాడుజిల్లా, ఆంధ్రప్రదేశ్.

పైనెంబరు ఓ.పి. లోని పిటీషనర్లు గుంటూరు 3వ అదనపు జూనియర్ సివిల్ జడ్జి కోర్టులోగల ఓ.యస్.46/2017ను గుంటూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జివారి కోర్టుకు బదిలీచేసి సదరు కోర్టులో పెండింగ్‌లో వున్న దావాలు ఓ.యస్. 192 /2018, ఓ.యస్.193/2018, ఓ.యస్.194/ 2018, ఓ.యస్.195/2018 వాటితో పాటుగా విచారణ జరిపించమని కోరుతూ సెక్షన్ 24 సి.పి.సి. ప్రకారం పై నెంబరు పిటీషన్ దాఖలు పరచగా అందులో రెస్పాండెంట్ నెం.1&2 అయిన మీకు నోటీసు ముట్టి ఉండనందున ఈ పేపరు ప్రకటన ద్వారా మీకునోటీసులు జారీ చేయవలసి నదిగా ది.23-01-2024న పైకోర్టువారు ఉత్త ర్వులు జారీచేసి మీ యొక్క హాజరు నిమిత్తము పై నెంబరు పిటీషన్‌ను **ది.23-02-2024** తేదికి వాయిదా వేసినందున మీరు సదరు పై తెలిపిన వాయిదా తేదిన పగలు **ఉ॥గం॥10-30ని॥**లకు పై కోర్టువారి ఎదుట హాజరుఅయి మీయొక్క ఆక్షే పణలు ఉన్నయెడల తెలియపరచుకొన వలసిన దిగా కోరడమైనది.లేనియెడల సదరు పైతెలిపిన పిటీషన్ ను మీ పరోక్షమందు విచారించి తీర్మానించ బడునని ఇందుమూలముగా తెలియజేయడం అయినది.

వాయిదా తేది : 23-02-2024

దొడ్డి వెంకటేశ్వరరావు,
పిటీషనర్ల తరపు న్యాయవాది, గుంటూరు.

మహారాజశ్రీ ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ జడ్జి వారి కోర్టులో, గుంటూరు

TRANSFER O.P. 859 / 2019

BETWEEN :

1. Movva Veera Reddy,2. Movva Rami Reddy @ Venkata Rami Reddy. ..Petitioners

AND

1.Pamaraju Mahija, 2.Manasage Surya Narayana Ramesh,3.Akella Surya Kumari, 4. Konda Ramachandra Reddy, 5. Amara Gopala Krishna Murthy, 6. Gade Ravi Shankar Reddy. ..Respondents

To,

R-1: పామరాజు మహీజా, తండ్రి. పామరాజు దుర్గాప్రసాద్.

R-2: మనసాగే సూర్యనారాయణ రమేష్, తండ్రి. శ్రీకాంత సూర్యనారాయణ, ఇరువురి నివాసం: దుర్గా సిమెంట్ వర్క్స్, దాచేపల్లి,దాచేపల్లి(మం), పల్నాడుజిల్లా, ఆంధ్రప్రదేశ్.

పైనెంబరు ఓ.పి. లోని పిటీషనర్లు గుంటూరు 2వ అదనపు జూనియర్ సివిల్ జడ్జి కోర్టులోగల ఓ.యస్. 64/2017ను గుంటూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జివారి కోర్టుకు బదిలీచేసి సదరు కోర్టులో పెండింగ్‌లో వున్న దావాలు ఓ.యస్. 192 /2018, ఓ.యస్.193/2018, ఓ.యస్.194/ 2018, ఓ.యస్.195/2018 వాటితో పాటుగా విచారణ జరిపించమని కోరుతూ సెక్షన్ 24 సి.పి.సి. ప్రకారం పై నెంబరు పిటీషన్ దాఖలు పరచగా అందులో రెస్పాండెంట్ నెం.1&2 అయిన మీకు నోటీసు ముట్టి ఉండనందున ఈ పేపరు ప్రకటన ద్వారా మీకునోటీసులు జారీ చేయవలసి నదిగా ది.23-01-2024న పైకోర్టువారు ఉత్త ర్వులు జారీచేసి మీ యొక్క హాజరు నిమిత్తము పై నెంబరు పిటీషన్‌ను **ది.23-02-2024** తేదికి వాయిదా వేసినందున మీరు సదరు పై తెలిపిన వాయిదా తేదిన పగలు **ఉ॥గం॥10-30ని॥**లకు పై కోర్టువారి ఎదుట హాజరుఅయి మీయొక్క ఆక్షే పణలు ఉన్నయెడల తెలియపరచుకొన వలసిన దిగా కోరడమైనది.లేనియెడల సదరు పైతెలిపిన పిటీషన్ ను మీ పరోక్షమందు విచారించి తీర్మానించ బడునని ఇందుమూలముగా తెలియజేయడం అయినది.

వాయిదా తేది : 23-02-2024

దొడ్డి వెంకటేశ్వరరావు,
పిటీషనర్ల తరపు న్యాయవాది, గుంటూరు.

మహారాజశ్రీ అడిషనల్ సీనియర్ సివిల్‌జడ్జి తెనాలి
ఓ.యస్. 178/2016 ఐ.ఎ. 294/2023

బిట్వీన్:

పెద్దిశెట్టి శీతారావమ్మ అండ్ ఇతరులు... వాదులు

మరియు విష్ణుమొలకల నాంచారయ్య అండ్ ఇతరులు

.... ప్రతివాదులు

ఆర్12 : ప్రసాదం వెంకట సాంబశివరావు,
తండ్రి : వెంకయ్య, 8-22, ఎరుకలపూడి

ఆర్14 : అన్నదాసు వెంకటేశ్వరరావు,
తండ్రి : సాంబశివరావు, 9-23, నుదురుపాడు.

ఆర్15 : దాసరి లక్ష్మమ్మ, భర్త : సాంబశివరావు,
6-32, చావలి.

పై నెంబరు పిటీషన్‌లో 12, 14, 15 ప్రతివాదులు కోర్టువారు పంపిన నోటీసులు బుద్ధిపూర్వకంగా త్రిప్పి పంపుచున్నందున, కోర్టువారు వారికి పేపరు పబ్లికేషన్ ద్వారా నోటీసులు ఆర్డరు వేసినారు. కావున 12, 14, 15 ప్రతివాదులు ది. 08-02-2024 ఉదయం 10-30 గం.లకు పై కోర్టు నందు స్వయంగా గానీ, ప్లీడరుగారి ద్వారా గానీ మాజరు కావలెను. లేనియెడల మీకు పరోక్షంగా పిటీషన్ తీర్మానించబడునని తెలియజేయడమైనది.

వాయిదా : 08-02-2024

ఎస్.బి.శివ,
పిటీషనర్ల తరపు న్యాయవాది

జనరల్ నోటీసు
మహారాజశ్రీ తెనాలి ప్రిన్సిపల్ సీనియర్ సివిల్‌జడ్జి వారి కోర్టులో
ఎస్.ఓ.పి. నెం. 13/2023

బిట్వీన్ :

Lanka Bapamma ... పిటీషనర్

ఎదిరి

1. Kandula @ Lanka Jyothi
2. The Superintendant Engineer, APSPDCL, Guntur.
3. MRO Duggirala. .... రెస్పాండెంట్స్

పై నెంబరు పిటీషన్‌లో పిటీషనరు తన కుమారుడైన లంకా సీతారామయ్య A.P.S.P.D.C.L. లో ఉద్యోగం చేయుచూ చనిపోయినందున అతనికి రావలసిన డెత్ బెనిఫిట్స్ షెడ్యూలు దాఖలా మొత్తంలో సగం తీసుకొను నిమిత్తం పిటీషనరు తనకు సక్సెషన్ సర్టిఫికెట్ ఇప్పించగలరని కోరుతూ సదరు కోర్టులో పిటీషను దాఖలు చేసియున్నందున యింకనూ ఎవరికైనా ఏ విధమైన ఆక్షేపణలు వున్న యెడల పై కోర్టువారు ది. 23-2-2024వ తేదీకి వాయిదా వేసియున్నారు. సదరు వాయిదారోజు ఉదయం 10-30 గం.లకు మీరు స్వయంగా గానీ, మీ తరపు న్యాయవాది ద్వారా గానీ శ్రీ కోర్టువారి యెదుట హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొన వలెను. లేనియెడల సదరు పిటీషన్‌ను మీ పరోక్షమున విచారించి తీర్మానించబడునని యావన్మందికి తెలియజేయడమైనది.

(శ్రీ కోర్టువారి ఉత్తర్వులతో)

వాయిదా : 23-2-2024

ఎం.పి.భీమేశ్వర్,
పిటీషనర్ తరపు అడ్వకేట్,
తెనాలి. సెల్ : 9133331157.

మహారాజశ్రీ నరసరావుపేట అదనపు సీనియర్ సివిల్‌జడ్జి వారి కోర్టులో
హెచ్.ఎం.ఓ.పి. నెం. 128/2023

మధ్య

దాడి (ఉరఫ్) చెమిటిగంటి విజయలక్ష్మి .... పిటీషనర్

ఎదిరి

దాడి ప్రసాద్ .... రెస్పాండెంట్

రెస్పాండెంట్ : దాడి ప్రసాద్, తండ్రి : బ్రహ్మాయ్య, హిందూ, 37 సం॥లు, డ్రైవర్, ఇంటి నెం. 2-78-1, కొత్తఊరు, యడ్లపాడు గ్రామం, మండలం, పల్నాడుజిల్లా.

పై నెంబరు గల పిటీషన్ నందు రెస్పాండెంట్ అయిన మీరు అనగా దాడి ప్రసాద్ తండ్రి : బ్రహ్మాయ్య కోర్టు సమన్లను అమలు నిమిత్తం ఈ పేపరు ప్రకటన ద్వారా శ్రీ కోర్టువారు తెలియజేయులాగు ఉత్తర్వులు ఇచ్చియున్నారు. సదరు పై తెలిపిన హెచ్.ఎం.ఓ.పి. నెం. 128/2023 నందు ది. 22-2-2024న వాయిదా అయివున్నది. కావున సదరు వాయిదారోజు మీరు స్వయంగా గానీ, వకీలు ద్వారా గానీ ఉదయం 10-30 గం.లకు మీరు శ్రీ నరసరావుపేట అదనపు సీనియర్ సివిల్‌జడ్జి కోర్టువారి ఎదుట హాజరై మీ ఆక్షేపణలు ఉన్న యెడల తెలుపవలసి వున్నది. లేనియెడల మీ పరోక్షమందు చట్ట ప్రకారం తీర్మానం చేయబడును. కావున ఈ ప్రకటన ద్వారా మీకు తెలియజేయడమైనది.

స్థలం : నరసరావుపేట
తేది :04-02-2024

ఇట్లు
యం.రత్నరాజు
పిటీషనరు తరపున న్యాయవాది
చిలకలూరిపేట.
సెల్ : 9849369450

NARASARAROPET MUNICIPALITY, NARASARAOPET
'e' – Procurement – Tender Notice

Tender Notice No.627/2023/E1, Dt.05-02-2024

1	Total No of Works	**19 No's. of works** Nit.No.18A/2023-24 – (Short Tender 1^{st} call) 32A/2023-24, 36A/2023-24 – (8^{th} call), 37A/2023-24 to 39A/2023-24, 41A/2023-24 42A/2023-24- (7^{th} call) 43A/2023-24 and 45A/2023-24 - (6^{th} call) 50A/2023-24, 52A/2023-24, 46A/2021-22 (5^{th} call), 57A/2023-24 (4^{th} call), 60A/2023-24 to 62A/2023-24, 64A/2023-24 and 65A/2023-24 – 2^{nd} call.	**4 No's. of works** 68A/2023-24 to 71A/2023-24 – 1^{st} Call.
2	Total Estimate Value of Works	**Rs.1,73,39,000/-**	**Rs.38,17,000/-**
3	Bid document download starting date.	06-02-2024 11:00 AM	06-02-2024 11:00 AM
4	Bid document download end date.	13-02-2024 04:00 PM	20-02-2024 04:00 PM
5	Last Date & Time for receipt of Bids.	13-02-2024 05:00 PM	20-02-2024 05:00 PM
6	(Nit.No.18A/2023-24, 36A/2023-24, 37A/2023-24 to 39A/2023-24 and 41A/2023-24, 45A/2023-24, 46A/2021-22 and 50A/2023-24, 52A/2023-24 - (Municipal General Funds), 32A/2023-24, 42A/2023-24 – (APHCL Grant/Municipal General Funds), 43A/2023-24 – (MPLADS – 2022-23), 57A/2023-24 and 60A/2023-24 to 62A/2023-24, 64A/2023-24 – (Municipal General Funds) and 67A/2023-24 – (MPLADS – 2023-24), 68A/2023-24 to 71A/2023-24 (Municipal General Funds)		

Note: Any addendum/corrigendum/bid clarifications/time extension shall be issued on the website only. No separate press notification shall be issued. Further details can be seen @ e-Procurement market place at www.tender.apeprocurement.gov.in

Sd/- Commissioner, NARASARAOPET MUNICIPALITY, NARASARAOPET.

ఎంఇఒ కార్యాలయంలో అధికారులకు వినతిపత్రం ఇస్తున్న మధ్యాహ్న భోజన కార్మికులు, నాయకులు

వేతనాలు, బిల్లులు ఇవ్వండి

మధ్యాహ్న భోజన పథకం కార్మికుల వినతి

ప్రజాశక్తి - వినుకొండ

మధ్యాహ్న భోజన పథకం నిర్వాహకుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని మధ్యాహ్న భోజన పథకం కార్మికుల యూనియన్ మండేపల్లి తిరుమల లక్ష్మి డిమాండ్ చేశారు. ఈ మేరకు స్థానిక ఎంఇఒ కార్యాలయం వద్ద సోమవారం నిరసన తెలిపి, వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా తిరుమల లక్ష్మి మాట్లాడుతూ సిఎం జగన్మోహన్‌రెడ్డి పాదయాత్రలో ఇచ్చిన హామీలను నెరవేర్చాలన్నారు. వేతనాలు, బిల్లులు చెల్లించాలని, వంటగ్యాస్‌ను ప్రభుత్వమే సరఫరా చేయాలని అన్నారు. ఉద్యోగ భద్రత కల్పించాలని, మెటర్నిటీ సెలవులు, రెండు జతల యూనిఫాం, గుర్తింపు కార్డులివ్వాలని డిమాండ్ చేశారు. సిఐటియు నాయకులు బి.వెంకటేశ్వర్లు, ఎస్.కె నాసర్‌బి, ఎస్.కె రంజాన్‌బి, ఆర్.మునివెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

క్రీడాకారులకు ట్రోఫీని ఇస్తున్న ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డి

త్వరలో వరికపూడిశెల పనులు : ఎమ్మెల్యే

ప్రజాశక్తి -దుర్గి

వరికపూడిశెల ప్రాజెక్టుపై టిడిపి నేతలు అసత్య ప్రచారం చేస్తున్నారని ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి విమర్శించారు. మండల కేంద్రమైన దుర్గిలోని మండల పరిషత్ కార్యాలయం వద్ద సోమవారం ఆసరా చెక్కులను ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వరికపూడిశెల పనులు త్వరలోనే ప్రారంభమవుతాయన్నారు. ఎన్నికలప్పుడు జగన్ ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చారని, మళ్లీ ఆయన్ను సిఎంను చేయాలని కోరారు. ఈ సందర్భంగా ఆడుదాం ఆంధ్ర పోటీల్లో ఖోఖో క్రీడలో జిల్లాస్థాయిలో విజేతలుగా నిలిచిన ముటుకూరు సచివాలయ సిబ్బందిని ఎమ్మెల్యే అభినందించారు. ట్రోఫీ, మెడల్స్‌ను వారికి అందించారు. రాష్ట్రస్థాయిలోనూ విజయం సాధించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఎంపిపి ఏచూరి సునీత సాయిశంకర్, జెడ్‌పిటిసి ఎస్.ఎలమంద, మార్కెట్ యార్డ్ చైర్మన్ వి.గోపాల్, ఎంపిటిసి కె.గోపాల్, పెద్దబ్బాయి పాల్గొన్నారు.

ఈపూరు తహశీల్దార్‌గా దిలీప్ కుమార్

ప్రజాశక్తి-ఈపూరు

ఈపూరు తహశీల్దార్‌గా బి.దిలీప్‌కుమార్ సోమవారం బాధ్యతలు చేపట్టారు. ఈయన గతంలో ప్రకాశం జిల్లా రాచెర్ల మండలంలో పనిచేశారు. ఇప్పటి వరకూ ఇక్కడ పనిచేసిన ఎవి సుధాకర్ ప్రకాశం జిల్లాకు బదిలీ అయ్యారు.

రెంటచింతల తహశీల్దార్‌గా రామ్మోహన్‌రావు

ప్రజాశక్తి - రెంటచింతల

రెంటచింతల తహశీల్దార్‌గా ఎస్.రామ్మోహన్‌రావు నియమితులయ్యారు. ఈయన నెల్లూరు జిల్లా దత్తలూరు తహశీల్దార్‌గా పని చేస్తుండగా ఇక్కడికి బదిలీ చేశారు. ఇప్పటి వరకూ ఇక్కడ పని చేసిన కె.పుల్లారావు తిరుపతికి బదిలీ అయ్యారు.

రోడ్డును తొలగించి ఐదేళ్లయినా పనులు చేయరా?

రహదారి నిర్మాణం కోసం సిఐటియు, రైతు సంఘం ఆధ్వర్యంలో రాస్తారోకో - వినతి

ప్రజాశక్తి - వినుకొండ

పలు ప్రాంతాల రాకపోకలకు అవసమైన రహదారి నిర్మాణం సత్వరమే చేపట్టాలని కోరుతూ రైతు సంఘం, సిఐటియు ఆధ్వర్యంలో ఆందోళన చేపట్టారు. మండలంలోని తిమ్మాయ పాలెం సచివాలయం వద్ద రహదారిపై సోమవారం గంటపాటు రాస్తారోకో చేశారు. నాయకులు బి.వెంకటేశ్వర్లు, ఆర్.మునివెంకటేశ్వర్లు మాట్లాడుతూ మండలంలోని కుమ్మరపాలెం, తిమ్మాయ పాలెం, శ్రీరామ నగర్, పానకాలపాలెం, దొండపాడు, రైతు నగర్, భారతపురం, నడిగడ్డ, ఆర్ అండ్ బి రహదారి నిర్మాణానికి ఐదేళ్ల క్రితం రూ.3 కోట్లు కేటాయించారని, పనులు ప్రారంభించేందుకు అప్పటికే ఉన్న రోడ్డును తొలగించారని తెలిపారు. అనంతరం ఎన్నికల్లో ప్రభుత్వం మారిపోవడంతో పనులు మళ్లీ ప్రారంభించలేదని, అప్పటినుంచి బస్సు రాకపోకలు నిలిచిపోయి ఆ ప్రాంత రైతులకు, విద్యార్థులకు, చిరు వ్యాపారులకు ప్రయాణం ప్రాణ సంకటంగా మారిందని ఆవేదన వెలిబుచ్చారు. దీనిపై ఎమ్మెల్యే బ్రహ్మనాయుడు దృష్టి పెట్టకపోవడం వల్లే పనులు ఆగాయన్నారు. రహదారి పనులు చేపట్టేందుకు అభ్యంతరాలు ఉన్నాయని చెప్పడంలో వాస్తవం లేదన్నారు. వినుకొండ నుండి రైతు నగర్ వరకు 13 కిలోమీటర్లు, ఇదే మార్గంలో శ్రీరామ్ నగర్ నుండి నడిగడ్డ వరకు ఐదు కిలోమీటర్లు రహదారి అస్తవ్యస్తంగా ఉందని చెప్పారు. ప్రతిరోజు విద్యార్థులు, కూలి పనులకు వెళ్లే కార్మికులు రహదారి సౌకర్యం లేక ఇబ్బందులకు గురవుతున్నట్లు చెప్పారు. దీంతోపాటు తిమ్మాయపాలెం లిఫ్ట్ ఇరిగేషన్ను అభివృద్ధి చేసి ఆయకట్టుకు నీరు అందిస్తామని ఎన్నికల ముందు వాగ్దానం చేసిన బ్రహ్మనాయుడు అనంతరం దాన్ని విస్మరించారని విమర్శించారు. రాసారోకో అనంతరం సచివాలయంలో వినతిపత్రం అందజేశారు. వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు పి.వెంకటేశ్వర్లు, ఐద్వా నాయకులు నాసర్‌బి, రైతులు ఆర్.అంజయ్య, సిహెచ్.వెంకటయ్య, ఆర్.శివ, ఎం.శివరామకృష్ణ, అంకమ్మరావు, టి.సుబ్బారావు పాల్గొన్నారు.

లక్ష్మీకాంతమ్మకు ఘన నివాళులు

ప్రజాశక్తి - యడ్లపాడు

కమ్యూనిస్టు కార్యకర్తగా సుదీర్ఘకాలం పని చేయడం కోసం ఒక వ్యక్తి నిమగ్నమవటానికి భార్య తోడ్పాటు పూర్తిస్థాయిలో అందితేనే సాధ్యపడుతుందని, అలాంటి అంకిత భావంతోనే లక్ష్మీకాంతమ్మ వ్యవహరించారని సిపిఎం, ప్రజా సంఘాల నాయకులు అన్నారు. మండలంలోని లింగారావుపాలేనికి చెందిన తోకల లక్ష్మీకాంతమ్మ గతనెల 26న మరణించగా సంస్మరణ సభ లింగారావుపాలెంలో సోమవారం నిర్వహించారు. సభకు సిపిఎం శాఖ కార్యదర్శి జి.హరిబాబు అధ్యక్షత వహించగా సిపిఎం, ప్రజా సంఘాల నాయకులు మాట్లాడుతూ ఉద్యమాలకు లక్ష్మీకాంతమ్మ అండగా నిలిచేవారని, సిపిఎం మండల కన్వీనర్ తోకల కోటేశ్వరరావు నాలుగు దశాబ్దాలుగా ప్రజా ఉద్యమాల్లో కొనసాగుతున్నారంటే అందులో లక్ష్మీకాంతమ్మ సహకారం ఎనలేనిదని అన్నారు. సభలో సిపిఎం సీనియర్ నాయకులు గద్దె చలమయ్య, గుంటూరు జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు వై.నేతాజి, పల్నాడు జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు వై.రాధాకృష్ణ, యుటిఎఫ్ సీనియర్ నాయకులు ఎన్.తాండవకృష్ణ, రైతు సంఘం నాయకులు ఎన్.నాగేశ్వరరావు, ఐద్వా నాయకులు గద్దె ఉమశ్రీ, నల్లమడ రైతు సంఘం అధ్యక్షులు డాక్టర్ కొల్లా రాజమోహన్‌రావు, వ్యవసాయ కార్మిక సంఘం పల్నాడు జిల్లా కార్యదర్శి ఎ.లక్ష్మీశ్వరరెడ్డి, టెలికం ఉద్యోగి రామ్మోహనరావు మాట్లాడారు. తొలుత లక్ష్మీకాంతమ్మ చిత్రపటానికి పలువురు పూలమాలలేని నివాళులర్పించారు. లక్ష్మీకాంతమ్మ కుమారులు మధు, వీరనారాయణ, ఐద్వా నాయకులు శివకుమారి, సిపిఎం గుంటూరు జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఎన్.భావన్నారాయణ, నాయకులు జె.ప్రతాపరెడ్డి, పి.వెంకటేశ్వరావు, ఎ.పెద్దబ్బాయి, ఎం.సురేష్ పాల్గొన్నారు.

పెదకూరపాడు తహశీల్దారుగా ప్రభాకర్‌రావు

ప్రజాశక్తి-పెదకూరపాడు

ఎన్నికల నేపత్యంలో చేపట్టిన బదిలీల్లో భాగంగా పెదకూరపాడు మండల తహశీల్దారుగా జె.ప్రభాకర్‌రావు సోమవారం బాధ్యతలు చేపట్టారు. గతంలో ఈయన బాపట్ల జిల్లా చీరాల తహశీల్దారుగా పనిచేస్తూ బదిలీపై ఇక్కడికి వచ్చారు. ఆయనకు కార్యాలయ సిబ్బంది నిర్మలకృష్ణ, వీఆర్వోలు, సర్వేయర్లు స్వాగతం పలికారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ సమస్యలను పరిష్కరిస్తామని ప్రభాకర్‌రావు అన్నారు.

అమరావతికి వెంకట రమణారావు

ప్రజాశక్తి - అమరావతి

అమరావతి నూతన తహశీల్దార్‌గా ఎ.వెంకట రమణారావు సోమవారం బాధ్యతలు చేపట్టారు. కార్యాలయానికి వచ్చిన ఆయనకు సిబ్బంది ఘన స్వాగతం పలికి పుష్పగుచ్ఛం ఇచ్చారు. ఈ సందర్భంగా వెంకట రమణారావు మాట్లాడుతూ గతంలో నెల్లూరు జిల్లా కావలి డివిజన్ జలదంకి మండలంలో పని చేసినట్లు తెలిపారు. ఎన్నికల నేపథ్యంలో అమరావతి బదిలీపై వచ్చానన్నారు. రెవెన్యూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు.

ఆక్రమణదారులకే అనుకూలంగా పోలీసులు

ఫిర్యాదుదారుల నుండి సమస్యలు వింటున్న ఎఎస్‌పి

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

జిల్లా కేంద్రమైన నరసరావుపేటలోని జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన జగనన్నకు చెబుదాంలో ప్రజల నుండి ఫిర్యాదులను అదనపు ఎస్పీ రాఘవేంద్ర స్వీకరించారు. వీటిని సకాలంలో పరిష్కరించాలని సంబంధిత పోలీసుల అధికారులను ఆదేశించారు.

ఉద్యోగం పేరిట రూ 3 లక్షల మోసం

చిలకలూరిపేట పట్టణం గాంధీపేటకు చెందిన పల్లపు మురళీకృష్ణకు విమానయానంలో ఉద్యోగం ఇప్పిస్తానని చెప్పి పట్టణంలోని సుభాని నగర్ చెందిన నాగూర్ షరీఫ్ రూ.3 లక్షలు తీసుకొని మోసం చేశాడని మురళీకృష్ణ తల్లిదండ్రులు ఏడుకొండలు, అనసూయ ఫిర్యాదు చేశారు. దీనిపై తాము ఇప్పటికే చిలకలూరిపేట పోలీసు స్టేషన్లో ఫిర్యాదు చేసినా న్యాయం జరగలేదన్నారు.

వడ్డీ వ్యాపారులు వేధిస్తున్నారు

తమ కుమారుడికి వారసత్వంగా కొంత ఆస్తి ఇవ్వగా చిరు వ్యాపారం చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారని, ఈ క్రమంలో కుమారుడు కొంత అప్పులు చేశాడంటూ మేము నివాసం ఉంటున్న ఇంటిని తనఖా పెట్టాలని మాచర్ల పట్టణానికి చెందిన వడ్డీ వ్యాపారి శివకేశవరెడ్డి ప్రతిరోజూ కొంతమంది దుండగులు ఇంటిమీదకు వచ్చి దౌర్జన్యం చేస్తున్నారని మండల కేంద్రమైన దుర్గికి చెందిన వెచ్చ సైదయ్య దంపతులు ఫిర్యాదు చేశారు. దీనిపై రక్షణ కల్పించాలని పోలీసులకు ఫిర్యాదు చేసినా ప్రయోజనం లేదని, వడ్డీ వ్యాపారి వేధింపుల నుండి కాపాడాలని కోరారు.

వడ్డీ వ్యాపారులు చంపేస్తామని బెదిరిస్తున్నారు

మాచర్లకు చెందిన కల్యాణం రమణ వద్ద వడ్డీకి రూ.2.40 లక్షలు తీసుకొని తిరిగి రూ.1.80 లక్షలు చెల్లించానని, అయితే రూ.5.80 లక్షలు చెల్లించకుంటే చంపేస్తామని బెదిరిస్తున్నారని, పోలీసులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని మాచర్ల పట్టణం సాగర్ రింగ్ రోడ్డు ప్రాంతానికి చెందిన ఎం.లక్ష్మీ ఫిర్యాదు చేశారు.

ఆక్రమణదారులకే పోలీసుల వత్తాసు

తనకు చెందిన 52 సెంట్ల స్థలంలో పక్కనే స్థలం ఉన్న మరో వ్యక్తి ఆక్రమించారని, ప్రశ్నించినందుకు దాడి చేసి దుర్భషలాడుతున్నారని క్రోసూరు మండలం బయ్యవరానికి చెందిన మహిళ ఫిర్యాదు చేశారు. పోలీసులకు ఫిర్యాదు చేస్తే ఆక్రమణదారులకే అనుకూలంగా మాట్లాడుతున్నారని వాపోయారు.

అంధుడినైనా పథకం ప్రకారం కేసు

పిన్నమనేని సుబ్బారావు అనే వ్యక్తి ఎవరో కూడా తనకు తెలియదని, అయితే బాకీ ఉన్నానంటూ అక్రమ కేసు పెట్టాడని చిలకలూరిపేట మున్సిపల్ కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న అంధుడు అవనిగడ్డ శ్రీనివాసరావు ఫిర్యాదు చేశారు. మున్సిపాల్టీలో పని చేస్తున్న గొల్లపల్లి పుష్పలతకు రూ.5 వేలు అప్పు ఇచ్చానని, కొన్ని రోజుల తర్వాత వాటిని తిరిగివ్వాలని అడిగినందుకు భర్త నాగేశ్వరరావుతో కలిసి దూషించి చంపేస్తామని బెదిరిస్తున్నారని, తనపై పథకం ప్రకారమే కేసు పెట్టారని వాపోయారు.

ప్రజాశక్తి
గుంటూరు 5
మంగళవారం 6 ఫిబ్రవరి 2024

నందివెలుగు రోడ్డు పనులకు శంకుస్థాపన

ప్రజాశక్తి-గుంటూరు

నందివెలుగు రోడ్డు పునరుద్ధరణ ద్వారా ప్రజలు పడుతున్న ఇబ్బందులకు పరిష్కారం దొరుకుతుందనినగర మేయర్ కావటి నాయుడు అన్నారు. బస్టాండ్ వద్ద ఎన్టీఆర్ విగ్రహం నుండి నందివెలుగు రోడ్డులోని గాంధీ బొమ్మ వరకు షుమారు 800 మీటర్ల బిటి రోడ్డును నేషనల్ క్లీన్ ఎయిర్ ప్రోగ్రాం (ఎన్.క్యాప్) నిధులురూ.3 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టనున్న పనులను సోమవారం ఎమ్మెల్సీ చంద్రగిరి ఏసురత్నం, కమిషనర్ కీర్తి చేకూరి, ఎంఎల్ఏ మహ్మద్ ముస్తఫాలతో కలిసి మేయర్ శంఖుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నందివెలుగు రోడ్డులో అనేక ఏళ్ల నుండి విస్తరణ పనుల జాప్యం వలన ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నార న్నారు. ప్రస్తుతం రూ.3 కోట్ల అంచనాలతో నూతన బిటి రోడ్ నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టామన్నారు. కార్యక్రమంలో ఈఈ కోటేశ్వరరావు, నూరి ఫాతిమా, డిఈఈ శ్రీధర్, ఏఈ సునీల్ కుమార్, స్థానిక కార్పొరేటర్లు పోలవరపు జ్యోతి, మహమూద్, ఇర్రి ధన లక్ష్మి, వివిధ డివిజన్ల కార్పొరేటర్లు, అధికారులు పాల్గొన్నారు.

మెడికల్ అండ్ హెల్త్ మహిళా ఉద్యోగుల సంక్షేమ సంఘం జిల్లా కార్యవర్గం ఎన్నిక

ప్రజాశక్తి-గుంటూరు

ఎపి మెడికల్ అండ్ హెల్త్ ఉమెన్ ఎంప్లాయీస్ వెల్ఫేర్ అసోసియేషన్ జిల్లా కార్యవర్గ సమావేశం స్థానిక ఎపిఎన్‌జిఒ హోమ్‌లో రాష్ట్ర అధ్యక్షురాలు వి.కె.ఎన్.జయలక్ష్మి, కార్యదర్శి పి.మాధవి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా అసోసియేషన్ జిల్లా నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షురాలిగా వి.శ్రీవాణి, కార్యదర్శిగా రామాంజినీదేవి, ట్రెజరర్‌గా యం.ఎమేల్యమ్మ, ఉపాధ్యక్షులుగా కె.కొండమ్మ, ఎస్.కె.వహీదా, జాయింట్ సెక్రెటరీలుగా ఎ.జాన్సీరాణి, పి.అరుణ, అసోసియేట్ ప్రెసిడెంట్‌గా ఆదిలక్ష్మి ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఎఎన్ఎంలకు ఎపిపిలు తగ్గించటం, గ్రేడ్-3 ఏఎన్ఎంలకు ప్రమోషన్లు, సచివాలయ ఏఎన్ఎంలకు మెడికల్ అండ్ హెల్త్ డిపార్ట్‌మెంట్ విధులు, కంట్రోల్ డిఎంఅండ్ హెచ్‌ఒకు మాత్రమే ఉండాలని, జిఒ 143 ప్రకారం అన్ని పిహెచ్‌సిలలో 14 పోస్టులు భర్తీ చేయాలని కోరారు.

తైక్వాండో క్రీడాకారునికి స్వర్ణపతకం

ప్రజాశక్తి-తెనాలి :స్థానిక చెంచుపేట యూనిక్ తైక్వాండో అకాడమి క్రీడాకారుడు కంభం వినయ్ నేషనల్ లెవెల్ యూత్ ఫెస్టివల్‌లో సత్తా చాటాడు. ఈనెల 1, 2, 3 తేదీలలో విజ్ఞాన్ యూనివర్సిటీ లో జరిగిన నేషనల్ లెవెల్ యూత్ ఫెస్టివల్ క్రీడలలో తైక్వాండో లో అండర్ 68 కేజీల విభాగంలో పాల్గొని ఉత్తమ ప్రతిభ కనబరిచి స్వర్ణ పతకం అందుకున్నాడు. అంతేకాకుండా నగదు బహుమతి కూడా గెలుచుకున్నట్లు యూనిక్ తైక్వాండో అకాడమీ డైరెక్టర్, కోచ్ బట్టు నాగరాజు తెలిపారు. బంగారు పతకం సాధించిన క్రీడాకారుడు వినయ్ ని కోచ్ నాగరాజు, గౌరవాధ్యక్షులు అందె బాల చంద్రమౌళి, పలువురు క్రీడాకారులు అభినందించారు.

7 నుండి ఎపిఎంఎస్ఆర్‌యు జాతీయ కౌన్సిల్ సమావేశాలు

పోస్టర్ ఆవిష్కరిస్తున్న నాయకులు

ప్రజాశక్తి-గుంటూరు : విజయవాడలో ఈనెల 7 నుండి 11వ తేదీ వరకూ జరిగే మెడికల్ రిప్రజెంటేటివ్ యూనియన్ ఆలిండియా జనరల్ కౌన్సిల్ సమావేశాలు, రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని ఆంధ్రప్రదేశ్ మెడికల్ అండ్ సేల్స్ రిప్రజెంటేటివ్స్ యూనియన్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు సిహెచ్.ఫణీంద్రకుమార్, ఎస్.కె.అబ్దుల్ సలీం పిలుపునిచ్చారు. సోమవారం స్థానిక బ్రాడీపేటలోని సిఐటియు కార్యాలయంలో సమావేశాలు, మహాసభల పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 7-9 తేదీల్లో ఆలిండియా జనరల్ కౌన్సిల్ సమావేశాలు జరుగుతాయన్నారు. దేశ వ్యాప్తంగా 750 మంది ప్రతినిధులు హాజరవుతున్నారన్నారు. ఈ సమావేశాలకు సిఐటియు జాతీయ ప్రధాన కార్యదర్శి తపన్‌సేన్ హాజరవుతారన్నారు. అలాగే 9-11 తేదీల్లో నిర్వహిస్తున్న రాష్ట్ర మహాసభలకు ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు హాజరు అవుతారన్నారు. పోస్టర్ ఆవిష్కరణలో జిల్లా నాయకులు జి.అనిల్‌కుమార్, ఎ.వెంకటరత్నం, ఎస్.కె.జానీ, కె.కృష్ణప్రసాద్, కె.స్వాములు, ఎస్.కె.అక్తర్‌బాషా పాల్గొన్నారు.

రోబోటిక్ సర్జరీతో నూరుశాతం కచ్చితత్వం

ప్రముఖ జాయింట్ రీప్లేస్‌మెంట్ సర్జన్ డాక్టర్ నరేంద్రరెడ్డి

ప్రజాశక్తి-గుంటూరు

మోకీలు మార్పిడి శస్త్ర చికిత్సలలో రానున్న కాలంలో రోబోటిక్ పాత్ర చాలా కీలకం కానుందని, సర్జరీలో నూరు శాతం ఖచ్చితత్వం సాధించవచ్చని ప్రముఖ జాయింట్ రీప్లేస్‌మెంట్ సర్జన్, సాయి భాస్కర్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ అధినేత డాక్టర్ బూసిరెడ్డి నరేంద్రరెడ్డి పేర్కొన్నారు. ప్రస్తుతం ఈ సర్జరీ కొంత ఖర్చుతో కూడుకున్నదైనప్పటికీ రోగికి అన్ని విధాలా అనుకూలతను తెచ్చిపెడుతుందన్నారు. సోమవారం అరండల్‌పేటలోని సాయిభాస్కర్ హాస్పిటల్‌లో కీళ్ల మార్పిడిలో రోబో పనితీరును విలేకరుల సమావేశంలో ప్రత్యక్షంగా వివరించారు. డాక్టర్ నరేంద్రరెడ్డి మాట్లాడుతూ మోకీలు మార్పిడి శస్త్ర చికిత్సలలో చిన్నపాటి మానవ తప్పిదాలను సైతం నూరుశాతం సరిచేసి, రోగికి పూర్వ స్థితిని సంతరించుకునే అవకాశం కల్పిస్తుందని చెప్పారు. పూర్తిస్థాయి ఆటోమేటిక్ రోబోతో నిర్వహించే మోకీలు మార్పిడి సర్జరీల ద్వారా ఇంప్లాంట్ అమరిక ఖచ్చితంగా ఉంటుందన్నారు. ఎముక కోత తగ్గి రోగి త్వరగా కోలుకుండారన్నారు. సర్జరీ సమయంలో మానవ ప్రమేయం నామమాత్రంగా ఉండటం, పరికరాల వాడకం తగ్గటం కారణంగా రక్తస్రావం జరగటం బాగా తగ్గిపోతుందని, తద్వారా బయటి రక్తం ఎక్కించే అవసరం కూడా తగ్గుతుందన్నారు. అలాగే ఆపరేషన్‌కు పట్టే

రోబో పనితీరును వివరిస్తున్న డాక్టర్ నరేంద్రరెడ్డి

సమయం కూడా తగ్గుతుందని, ఇన్‌ఫెక్షన్ సోకే అవకాశం దాదాపుగా ఉండదన్నారు. దేశంలో ఇప్పటి వరకూ 50 ఆటోమేటిక్ రోబోలు ఉండగా, ఎపిలో ఇది మొదటిదని తెలిపారు. కీళ్ల మార్పిడి శస్త్ర చికిత్సలలో వస్తున్న ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఎప్పటికప్పుడు రోగులకు అందుబాటులోకి తీసుకురావటంలో సాయిభాస్కర్ ఎల్లప్పుడూ ముందుంటుం దని డాక్టర్ నరేంద్రరెడ్డి పేర్కొన్నారు. అనంతరం రోబోటిక్ సర్జరీ చేయించుకున్న రోగులు తమ అనుభవాలను వివరించారు. సమావేశంలో డాక్టర్ మర్రెడ్డి శివారెడ్డి, డాక్టర్ కొనకళ్ల శ్రీనివాస్, డాక్టర్ విజయశేఖర్, డాక్టర్ ఎరగూటి సాంబశివారెడ్డి, డాక్టర్ కిరణ పాల్గొన్నారు.

విద్యార్థికి నగదు అందజేస్తున్న ఉపాధ్యాయులు

జాతీయస్థాయి పోటీలకు ఆర్యచరణ్

ప్రజాశక్తి-తాడేపల్లి : ఈ నెల 9వ తేదీ నుండి 12వ తేదీ వరకు భోపాల్‌లో జరిగే జాతీయస్థాయి సబ్ జూనియర్, జూనియర్ కానోయింగ్, కయా కింగ్ పోటీలకు పెనుమాకలోని వందేమాతరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న విద్యార్థి పి.ఆర్య చరణ్ ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయులు వి.పూర్ణచంద్రశేఖం రావు తెలిపారు. జూనియర్ 200 మీటర్ల కయాకింగ్, జూనియర్ 500 మీటర్ల కయాకింగ్ ఈవెంట్లకు ఎంపికై జాతీయ స్థాయి పోటీలకు అర్హత సాధించినట్లు చెప్పారు. పాఠశాల ఉపాధ్యాయుల సహకారంతో పాఠశాల తరపున ఆర్యచరణ్‌కు రూ.6 వేలు నగదు అందజేశారు. దీనికి కృషి చేసిన వ్యాయామ ఉపాధ్యాయులు బి.రమేష్, హరికృష్ణలను అభినందించారు.

విజేతలకు బహుమతులు ప్రదానం

ప్రజాశక్తి-తాడేపల్లి

ఆడుదాం ఆంధ్రాలో భాగంగా నియోజకవర్గ స్థాయి నుంచి జిల్లాస్థాయి వాలీబాల్ పోటీల్లో గెలుపొందిన విజేతలు టి.లక్ష్మీసాయిదుర్గ, టి.పల్లవి, కె.సాయిశ్రీ, వి.హేమ, తనుశ్రీ, ఎం.వైష్ణవి, వి.సుప్రియ, షేక్ అరీఫ, రమీజ, మస్తాని, పి.దీపిక, సిహెచ్.సుస్మిత, దేవితో పాటు వాలీబాల్ టీమ్‌కు వైసిపి ఎంటిఎంసి అధ్యక్షులు దొంతిరెడ్డి వేమారెడ్డి సోమవారం కిట్స్, షూస్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడకారుల్లో దాగి ఉన్న నైపుణ్యాలను గుర్తించడానికి ప్రభుత్వం ఆడుదాం ఆంధ్ర క్రీడా పోటీలను నిర్వహిస్తుందన్నారు. ఆటల ద్వారా స్ఫూర్తి నింపుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పీడీ రమేష్, పిఇటిలు రజనీనాయక్, రవి, సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.

బహుమతులు అందజేస్తున్న వేమారెడ్డి

సిపిఎం, ప్రజా సంఘాల నాయకులపై కేసు కొట్టివేత

ప్రజాశక్తి - మంగళగిరి :2018లో మంగళగిరి అంబేద్కర్ సెంటర్ వద్ద పెద గొట్టిపాడు దళితులపై పెత్తందార్ల దాడికి నిరసన తెలిపారనే ఆరోపణతో అప్పటి ప్రభుత్వం మంగళగిరి పట్టణ పోలీసులు సిపిఎం, ప్రజా సంఘాలనాయకులపై పెట్టిన అక్రమ కేసును ప్రాసిక్యూషన్ వారు రుజువు చేయలేకపోవడంతో సోమవారం మంగళగిరి అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి వి ప్రత్యూష కేసు కొట్టి వేస్తూ తీర్పునిచ్చారు. ఈ కేసుకు సంబంధించి 2018 లో మంగళగిరి అంబేద్కర్ సెంటర్లో గుంటూరు జిల్లా పెదగొట్టిపాడు లో దళితులపై పెత్తందారులు మూకుమ్మడిగాచేసిన దాడిని ఖండిస్తూ నిరసన తెలిపారని ఆరోపిస్తూ సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎస్ఎస్ చెంగయ్య, ఎం రవి, సిపిఎం నాయకులు వై కమలాకర్, ఎం భాగ్యరాజు, కుర్ర ఏడుకొండలు ప్రగతిశీల కార్మిక సమాఖ్య రాష్ట్ర కార్యదర్శి బి. కొండారెడ్డి , కుల నిర్మూలన పోరాట సమితి రాష్ట్ర కార్యదర్శి కే కృష్ణ, చైతన్య మహిళా సంఘం నాయకురాలు పచ్చల సిపోరా ల పై మంగళగిరి పట్టణ పోలీసులు అక్రమా కేసు బనాయించారు. ఈ కేసులో ముద్దాయిలుగా ఉన్న నాయకులు

కోర్టు ఆవరణలో కేసు కొట్టివేసిన అనంతరం సిపిఎం, ప్రజా సంఘాల నాయకులు

అప్పటినుండి మంగళగిరి కోర్టుకు వాయిదాలకు హాజరవుతున్నారు. నాయకుల తరపున ప్రముఖ న్యాయవాది కేవీ ప్రసాద్ వాదించారు. సిపిఎం, ప్రజా సంఘాల నాయకుల తరపున వాదించిన ప్రముఖ న్యాయవాది కె.వి ప్రసాద్ కు సిపిఎం , ప్రజా సంఘాల నాయకులు ధన్యవాదాలు తెలిపారు.

బాధ్యతలు స్వీకరించిన పలువురు తహశీల్దార్‌లు

ప్రజాశక్తి దుగ్గిరాల

ఎన్నికల నిర్వహణలో ఎటువంటి పక్షపాతం లేకుండా సమర్థవంతంగా నిర్వహించేందుకు తన వంతు కృషి చేస్తామని సోమవారం దుగ్గిరాల తాసిల్దార్ గా పదవీ బాధ్యతలు చేపట్టిన కే రవిబాబు అన్నారు. ఎన్నికల నిర్వహణలో భాగంగా ప్రకాశం జిల్లా బల్లికురవ మండలం నుండి బదిలీపై దుగ్గిరాలకు వచ్చి న ఆయన పదవి బాధ్యతలు స్వీకరించారు. డిప్యూటీ తాసిల్దార్ యు రాజేష్ మరియు రెవెన్యూ సిబ్బంది ఆయనకు ఘనంగా స్వాగతం పలికారు.

ప్రజాశక్తి-కొల్లిపర

కొల్లిపర మండల తహ శీల్దార్‌గా ఎన్ శ్రీనివాసులు బాధ్యతలు చేపట్టారు. ఎన్నికల బదిలీల్లో భాగంగా పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా సైదాపురం మండలం నుంచి బదిలీపై కొల్లిపర మండల తహసిల్దార్ గా బాధ్యతలు చేపట్టారు. తహసీల్దారును రెవెన్యూ సిబ్బంది స్వాగతించారు.

తహశీల్దార్‌కు స్వాగతం చెబుతున్న సిబ్బంది

ప్రజాశక్తి - తాడికొండ

తాడికొండకు నూతన తహశీల్దార్‌గా మధుసూదన్ రావు సోమవారం ఉద్యోగ బాధ్యతలు చేపట్టారు. ప్రకాశం జిల్లా చీమకుర్తికి చెందిన మధుసూదన్ రావు బదిలీలలో భాగంగా తాడికొండ వచ్చారు. ఇప్పటివరకు ఇక్కడ తహసీల్దార్ ఫణీంద్ర బాబు చిన్నగంజాంకు బదిలీ అయ్యారు. తహసీల్దార్ మధుసూధనరావు ను కార్యాలయ సిబ్బంది మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

ప్రజాశక్తి-పొన్నూరు రూరల్

పొన్నూరు మండల నూతన తహసీల్దార్ గా సూర్యనారాయణ సింగ్ సోమవారం కార్యాలయంలో పదవీ బాధ్యతలు స్వీకరించారు. సాధారణ బదిలీల్లో భాగంగా నెల్లూరు జిల్లా గుడ్లూరు మండలం నుంచి బదిలీపై పొన్నూరు వచ్చినట్లు ఆయన మీడియాకు తెలిపారు. తహసిల్దార్ ను రెవెన్యూ సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు.

పోస్టర్ ఆవిష్కరిస్తున్న యుటిఎఫ్ నాయకులు

ఓపీఎస్‌ను పునరుద్ధరించాలి

కొల్లిపరలో పోస్టర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి - కొల్లిపర

సిపిఎస్ రద్దుచేసి పాత పెన్షన్ విధాన పునరుద్ధరణ రాజకీయ అజెండా కావాలని యుటిఎఫ్ రాష్ట్ర ఆడిట్ కమిటీ కన్వీనర్ టీ మల్లేశ్వరరావు అన్నారు. సిపిఎస్ రద్దుచేసి ఓ పి ఎస్ విధానాన్ని పునరుద్ధరించాలని కోరుతూ యుటిఎఫ్ చేపట్టిన దశల వారి ఆందోళనలో భాగంగా సోమవారం కొల్లిపర మండలం అన్నవరపులంక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజన సమయంలో గోడ పత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మల్లేశ్వరరావు మాట్లాడుతూ ఓట్ ఫర్ ఓ పి ఎస్ అనే నినాదంతో రానున్న ఎన్నికల్లో పాత పెన్షన్ పునరుద్ధరణ రాజకీయ ఎజెండా కావాలని కోరారు. యుటిఎఫ్ మండల కార్యదర్శి కె హనుమంతరావు మాట్లాడుతూ అన్ని రాజకీయ పార్టీలు సిపిఎస్ విధానం రద్దు పై తమ వైఖరిని స్పష్టం చేయాల న్నారు. రానున్న ఎన్నికల్లో ఓపిఎస్ సాధన లక్ష్యంగా పోరాటం కొనసాగిస్తామన్నారు. కార్య క్రమంలో కిరణ్ శ్యాం కుమార్ ఖాన్ శ్రీనివాస్ నాయక్ మురళీకృష్ణ పాల్గొన్నారు

మూడేళ్లుగా రెవెన్యూ అధికారులు పట్టించుకోవట్లేదు

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

జగనన్నకు చెబుదాం ఫిర్యాదులపై అధికారులు సకాలంలో స్పందించి సమస్యలు పరిష్కరించాలని రెవిన్యూ అధికారి వినాయకం అధికారులను ఆదే శించారు. స్థానిక కలెక్టర్ కార్యా లయంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ స్పందన హాలులో సోమవారం ట్రైనీ కలెక్టర్ కల్పశ్రీ, జిల్లా రెవెన్యూ అధికారి వినాయకం, పల్నాడు అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ వైస్ చైర్మన్ శ్రీనివాసులరెడ్డి, ఐసిడిఎస్ పిడి ఉమారాణి, పులిచింతల ప్రాజెక్టు స్పెషల్ కలెక్టర్ పిఎ ముని తదితరులు పాల్గొని ప్రజల నుండి వచ్చిన 120 అర్జీలు స్వీకరించారు. ఆయా అర్జీలను సంబంధిత శాఖ అధికారులకు అందజేస్తూ త్వరిత గతిన పరిష్కరించాలని ఆదేశించారు. దూర ప్రాంతాల నుండి వచ్చిన అర్జీ దారులకు రెడ్ క్రాస్ సొసైటీ ఉచిత భోజన వసతిని ఏర్పాటు చేసింది.

'జగనన్నకు చెబుదాం'లో అర్జీదారుల నుండి ఫిర్యాదులు స్వీకరిస్తున్న డిఆర్వో వినాయకం

1.20 సెంట్ల పొలానికి 80 నమోదు చేశారు

1983 లో వారసత్వంగా తన తండ్రి నుండి 1.20 సెంట్ల వ్యవసాయ భూమి సంక్రమించిందని దానిపై ఎటువంటి వివాదాలు లేకపోయినా రెవిన్యూ అధి కారులు కొందరు కుమ్మక్కై తన భూమిలో నుండి అక్రమంగా 20 సెంట్లను మరో రైతుకు వెబ్ ల్యాండ్‌లో నమోదు చేశారని వినుకొండ మండలం వెల్లటూరుకి చెం దిన అద్దలపూడి వెంకటేశ్వర్లు చెప్పారు. సాకులు చెబుతూ ఇంకొన్ని సెంట్లను తొల గించారని దీనిపై మూడేళ్లుగా రెవిన్యూ అధికారుల చుట్టూ తిరిగినా ప్రయోజనం లేకపోవడంతో కలెక్టర్ కార్యాలయంలో ఫిర్యాదు చేసినట్లు చెప్పారు.

విన్నర్ మొక్క జొన్న సాగుతో మునిగాం

నూజివీడు విత్తన కంపెనీకి చెందిన విన్నర్ రకం మొక్క జొన్న సాగు చేపట్టి నిండా మునిగామని రొంపిచర్ల మండలం గోగుల పాడుకి చెందిన జాగర్లమూడి వీంబ్రహ్మం, జాగర్లమూడి అశోక్‌కుమార్, జాగర్లమూడి కోటేశ్వరరావు ఫిర్యాదు చేశారు. పంటను పరి శీలించిన విత్తన కంపెనీ ప్రతినిధులు కానీ, భవానీ సీడ్స్ దుకాణం యజమాని కానీ తమకు నష్ట పరిహారం చెల్లింపు విష యంలో స్పందించడం లేదని చెప్పారు. నీటి ఎద్దడి ఉన్నప్పటికీ వాగులు, చెరువుల నీటిని దూరం నుండి సరఫరా చేసి అప్పులు చేసి సాగు చేస్తున్నామని తమకు నష్టపరిహారం చెల్లించకపోతే ఆత్మహత్యే శరణ్యమని తమ ఫిర్యాదులో వాపోయారు.

22ఎ నుండి తొలగించండి

1987 లో ప్రభుత్వం తమ పెద్దలకు 30 మందికి పైగా 23 ఎకరాలకు డికె పట్టా మంజూరు చేసిందని, అప్పటి నుండి ఆ భూములు సాగు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నామని ప్రభుత్వం చేప ట్టిన రీసర్వేలో గ్రామ మండల సర్వేయర్లు తమ భూములను 22 ఎ లిస్ట్ నుండి తొలగించాలని వినతి పత్రం ఇస్తే నిర్లక్ష్యం చేస్తున్నారని దాచేపల్లి మండలం రామాపురం ఎస్.సి కాలనీకి చెందిన దళిత రైతులు లింగయ్య, సైదులు, విజయరాజు,

చిన్నా వినతిపత్రం అంద జేశారు. ఆ భూములే తమకు ఆధారమని అధికారులు స్పందించి తమ భూములను 22ఎ నుండి తొలగించాలని కోరారు.

దుర్గి తహశీల్దార్‌గా జి.రజనీకుమారి బాధ్యతలు

ప్రజాశక్తి-దుర్గి

దుర్గి మండల తహశీల్దార్ గాసోమవారం జి రజనీ కుమారి ఉద్యోగ బాధ్యతలు చేపట్టారు. ప్రకాశం జిల్లా మద్దిపాడు మండల తహశీల్దా ర్‌గా పని చేస్తున్న ఆమె దుర్గి మండలానికి బదిలీ అయ్యారు. దుర్గి కార్యాలయ సిబ్బంది విఆర్వోలు.విఆర్ఎలు ఆమెను సాదరంగా స్వాగతించారు. ఉద్యోగబాధ్య తలు స్వీకరించిన అనంతరం స్టాఫ్ మీటింగ్ నిర్వ హించారు. ఇక్కడి ప రిస్థితిని అడిగి తెలుసుకుని పలు సూచనలు చేశారు. ఈ సందర్భగా రజనీకుమారిని సన్మానించారు. కాగా, దుర్గి తహశీల్దార్ మార్కాపురం బదిలీపై వెళ్లారు.

ప్రణాళికా బద్ధంగా చదివితే 'సివిల్స్' సాధించొచ్చు

ప్రజాశక్తి - నరసరావుపేట

నరసరావుపేట స్థానిక కృష్ణవేణి డిగ్రీ కళాశాలలో సోమవారం విద్యార్థులకు సివిల్స్ పై అవగాహన సదస్సు నిర్వహించామని కళాశాల ప్రిన్సిపల్ నాతని వెంకటేశ్వర్లు తెలియజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నియో మోటార్స్ ఇనిస్ట్యూట్(హైదరాబాద్) డైరెక్టర్ అండ్ సీఈవో ఎం.భరత్ కుమార్ హాజరయ్యారు.

మాట్లాడుతున్న నియో మోటార్స్ డైరెక్టర్ అండ్ సీఈవో ఎం భరత్ కుమార్

విద్యార్థి దశ నుంచి సివిల్స్ పై అవగాహన పెంచుకోవాలని, పట్టుదలతో శ్రమించి ప్రణాళిక బద్ధంగా చదువు కుంటే సివిల్స్ సాధించవచ్చు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫారెస్ట్ డిపార్ట్మెంట్ నుంచి ఎం.శ్రీకాంత్ మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగం సాధించాలంటే పట్టుదలతో కూడిన శ్రమ క్రమ శిక్షణ ఉండాలన్నారు. ప్రస్తుతం ప్రభుత్వ ఉద్యో గాలకు ఉన్న డిమాండ్‌ను పోటీని దృష్టిలో పెట్టుకొని ప్రతి విద్యార్థి ప్రణాళిక పద్ధతిగా ఉండాలన్నారు.సివిల్స్ లో ఉండే రాతపరీక్ష,ఇంటర్వ్యూల గురించి వివరించారు. ఒక లక్ష్యం ఎంచుకుంటే సాధించేవరకు విశ్రమించకూడదని అన్నారు.కార్యక్రమంలో టిపిఒ బాలకోటేశ్వరరావు, కె.సతీష్ పాల్గొన్నారు.

'కేజీ బేసిన్‌లో మన వాటా'పై నేడు రౌండ్‌టేబుల్ సమావేశం

ప్రజాశక్తి-చిలకలూరిపేట

స్థానిక ఎన్ఆర్‌టి సెంటర్ లోని సిపిఐ కార్యాలయంలో మంగళవారం సాయంత్రం 5 గంటలకు 'కేజీ బేసిన్‌లో మన వాటా' అనే అంశంపై రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించనున్నట్లు నల్లమడ రైతు సంఘం అధ్యక్షులు కొల్లా రాజమోహన్‌రావు సోమవారం ఒక ప్రక టనలో తెలిపారు. ఈ సమావేశానికి పట్టణ నియోజకవర్గ అఖిలపక్ష నాయకులు, మేధావులు తప్పనిసరిగా హాజరుకావాలని కోరారు. కాకినాడకు 30 కిలోమీటర్ల దూరంలో సముద్రగర్భం నుండి జనవరి 7న ముడి చమురు ఉత్పత్తి ప్రారంభమైన విషయాన్ని తెలిపారు. కృష్ణా, గోదావరి బేసిన్‌లో గ్యాస్ తో పాటు చమురు ఉత్పత్తి విలువలో 50 శాతం మనకు రావాల్సి ఉందని, సహజ న్యాయ సూత్రం 12 వ ఆర్థిక సంఘం చెప్పిన దాని ప్రకారం సహజ వనరులు ఏ రాష్ట్రంలో వుంటే అక్కడ ఉత్పత్తిలో 50 శాతం కేటాయిం చాలనే నిబంధన ఉందని తెలిపారు. ఆవిధంగా కేటాయించ కుండా ఎక్కడో 1500 కి.మీ. దూరంలో ఉన్న గుజరాత్, మహారాష్ట్రకు మన తీరం నుండి గ్యాస్ ను తరలించడం ఎంతో దుర్మార్గమైన చర్యగా అభివర్ణించారు. కేంద్ర ప్రభుత్వ అండతో సహజవనరులు రిలయన్స్ సంస్థ పాలవుతున్నాయని విమర్శించారు. మన వాటా మనకు ఇస్తే వంటగ్యాస్ ను రూ.100కే సర ఫరా చేయవచ్చని తెలిపారు.

కమిషనర్ వెంకట దాసుకు సన్మానం

ప్రజాశక్తి-విజయపురిసౌత్

మాచర్ల మున్సిపల్ కమిషనర్‌గా నూతన బాధ్యతలు చేపట్టిన డేరంగుల వెంకట దాసుకు ఆంధ్రప్రదేశ్ వడియరాజుల ఉద్యోగుల సంక్షేమ సంఘ రాష్ట్ర అధ్యక్షులు చల్లా పిచ్చయ్య ఆధ్వర్యంలో కమిషనర్ కార్యాలయంలో సోమవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పిచ్చయ్య మాట్లాడుతూ కమిషనర్ వెంకట దాస్ ఆధ్వర్యంలో మాచర్ల పట్టణం మరింత అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో కొమర అనంతరాములు,శివ ప్రసాద్,అమర్నాథ్, బోసు,కొండలు, శివ తదితరులు ఉన్నారు.

ఉద్యోగాలు సాధించిన విద్యార్థులతో కళాశాల సిబ్బంది

ప్రజాశక్తి - నరసరావుపేట

నరసరావుపేట జొన్నలగడ్డ లో స్థానిక తిరుమల ఇంజనీరింగ్ కళాశాలలో శుక్రవారం హైదరాబాద్ కు చెందిన లూమినా డేటా మాటిక్స్ ఆధ్వర్యంలో ఇంటర్వ్యూ నిర్వహించారు. కళాశాలకు చెందిన వివిధ బ్రాంచ్‌ల విద్యార్థులు 263 మంది పాల్గొనగా 11 మంది విద్యార్థులు ఎంపికైనట్లు కళాశాల ప్రిన్సిపాల్ డా. వై వి నారాయణ సోమవారం తెలిపారు. లుమినా డేటా మాటిక్స్ కంపెనీ ప్రతినిధి మాట్లాడుతూ ఉద్యోగాలకు ఎంపికైన ప్రతి విద్యార్థికి సంవత్సరానికి రూ.4 లక్షల వేతనం ఇస్తూ ఉద్యోగాలకు తీసుకుంటున్నట్లు చెప్పారు. ఉద్యోగాలు సాధించిన విద్యార్థులను కళాశాల యాజమాన్యం, కళాశాల కరస్పాండెంట్ అండ్ సెక్రటరీ రావెల సత్యనారాయణ, కళాశాల చైర్మన్ బొల్లా బ్రహ్మనాయుడు, వైస్ చైర్మన్ బత్తిన నాగేశ్వరరావు, కోశాధికారి దండా బ్రహ్మానందం,కళాశాల ప్లేస్‌మెంట్ ఆఫీసర్ సాంబశివరావు అభినందించారు.

నేడు పురపాలక సంఘం అత్యవసర సమావేశం

ప్రజాశక్తి-చిలకలూరిపేట

పురపాలక సంఘం అత్యవసర సమావేశం మంగళవారం ఉదయం 11 గంటలకు జరుగుతుందని మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. అజెండాలోని నాలుగు అంశాలపై చర్చ, ఆమోదించడంపై ఈ సమావేశంలో చర్చించనున్నట్లు తెలిపారు. ఈ సమావేశానికి కౌన్సిలర్లు అందరూ హాజరు కావాలని కోరారు.

రూ.10 లక్షలు మైనింగ్ నిధులు విడుదల

ప్రజాశక్తి - రెంటచింతల

మండలంలోని మంచికల్లు ఎస్టి కాలనీలో ఆంజ నేయ స్వామి గుడికి ప్రహరీ నిర్మాణం నిమిత్తం 10 లక్షలు విడుదలైనట్లు పంచాయతీరాజ్ డిఇ పాశం శ్రీనివాస్ రెడ్డి తెలి పారు. మైనింగ్ శాఖ ద్వారా ఈ నిధులు విడుదలైనట్లు తెలిపారు.

రేషన్ షాపుల తనిఖీ

ప్రజాశక్తి - రెంటచింతల

మండల కేంద్రమైన రెంటచింతల, పాలువాయి గ్రామాల్లో వివిధ రేషన్ షాపులను ఆర్ఐ కాంతారావు నేతృత్వంలో తనిఖీ చేశారు. ఎమ్‌డియ్ వాహనాన్ని ఎక్కడో బజారులో నిలబెట్టి లబ్ధిదారులను వాహనాల వద్దకు రప్పించి ప్రయత్నం చేయవద్దన్నారు. ఆర్ఐ వెంట వీఆర్వో రేఖ ప్రియదర్శిని, రామకృష్ణ ఉన్నారు.

మృతురాలి కుటుంబానికి ఆర్థిక సాయం

ప్రజాశక్తి-బెల్లంకొండ

మండల కేంద్రంలో వైసిపి అభిమానులు షేక్ గౌస్ షేక్ జాంగిర్ లా తల్లి షేక్ మస్తాన్ బి (80) సోమవారం వృద్ధా ప్యం ఈ విషయాన్ని ఎమ్మెల్యే నంబూరు శంకర రావు దృష్టికి స్థానిక వైసిపి నాయకులు తీసుకువెళ్లారు. మృతురాలి కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే ఇచ్చిన రూ. 5,000 ఆర్థిక సహాయాన్ని వైసిపి నాయకులు అందజేశారు. కార్యక్రమంలో కన్వీనర్ పి.షేక్ మౌలాలి, జి.చినబాబు, మైనార్టీ నాయకులు యు.షేక్ దూద మేస్త్రి, సీనియర్ నాయ కులు జి.నర్సిరెడ్డి, ఎం.షేక్ బురే సైదా, గౌస్‌జహంగీర్ పాల్గొన్నారు.

'ఇంటర్ విద్యార్థుల కడుపు కొట్టిన ప్రభుత్వం'

ప్రజాశక్తి-రాజుపాలెం

ప్రభుత్వ జూనియర్ కాలేజీలలో చదువుకునే విద్యార్థులకు మధ్యాహ్నం భోజనం పథకం తీసేసి జగన్‌రెడ్డి విద్యార్థుల కడుపు కొడుతున్నాడని సత్తెనపల్లి నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షుడు రాఘవ యాదవ్ విమర్శించారు. పాఠ్యపుస్తకాలు కూడా ఇవ్వకుండా పేద విద్యార్థులను చదువుకు దూరం చేస్తున్నారని అన్నారు. మండల డివిజన్ జిల్లా కేంద్రాలలో ఉండే ప్రభుత్వ కాలేజీలలో ఎస్సీ,ఎస్టీ,బీసీ మైనార్టీలకు చెందిన పేద విద్యార్థుల సంఖ్య ఎక్కువగా ఉంటుందని అన్నారు.

'పల్లెకి పోదాం'ను జయప్రదం చేయండి

ప్రజాశక్తి-కారంపూడి

భారతీయ జనతా పార్టీ క్షేత్రస్థాయిలో బలపడటమే లక్ష్యంగా 'పల్లెకి పోదాం' కార్యక్రమాన్ని ఈ నెల 9, 10, 11 తేదీల్లో నిర్వహించనున్నట్లు మాచర్ల అసెంబ్లీ కన్వీనర్ జి. నాసరయ్య పేర్కొన్నారు. దీనిలో భాగంగా కారంపూడి మండల పరిధిలోని కార్యకర్తలతో విస్తృత స్థాయి సమావేశాన్ని నిర్వహించారు. కార్యకర్తలకు 'పల్లెకి పోదాం'కి సంబంధించిన వర్క్‌షాప్ నిర్వహించి దిశా నిర్దేశం చేశారు. కార్య క్రమంలో నరసరావుపేట పార్లమెంట్ జిల్లా ప్రధాన కార్యదర్శి మేడం. రమేష్, ఓబిసి మోర్చా రాష్ట్ర నాయకులు ఎస్.హనుమంతరావు, జిల్లా కార్యవర్గ సభ్యులు పి.శ్రీనివాసరావు, నియోజకవర్గ ఎస్సీ మోర్చా నాయకులు విజయ్‌కుమార్ పాల్గొన్నారు.

లలితా సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్‌లో

29 వరకు ఉచితంగా కేన్సర్ నిర్ధారణ శిబిరం

ప్రజాశక్తి - గుంటూరు

అంతర్జాతీయ కేన్సర్ దినోత్సవం సందర్భంగా గుంటూరులోని లలితా సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్‌లో ఈనెల 29వ తేదీ వరకూ ఉచితంగా నిర్వహించే కేన్సర్ నిర్ధారణ శిబిరం సోమవారం ప్రారంభమైంది. హాస్పిటల్ స్పెషల్ క్లీనిక్ ప్రాంగణంలో ప్రతిరోజూ ఈ శిబిరం కొనసాగుతుందని మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ రాఘవశర్మ తెలిపారు. ఆంకాలజి కన్సల్టేషన్, ఇసిజి, బిపి, షుగర్, అల్ట్రా సౌండ్ బ్రెస్ట్, ప్యాప్ స్మియర్ టెస్ట్, ఛాతి ఎక్స్ రే, బిఎంఐ, డైట్ కౌన్సిలింగ్ సేవలు అందిస్తామని చెప్పారు. వంశపారంపర్యంగా కేన్సర్ ఉన్న వారు, పొగాకు అలవాటున్న వారు, శరీరంలో ఎక్కడైనా కణితలున్నవారు, కారణం లేకుండా బరువు తగ్గతున్నవారు, ఆకలిలేమి, మలబద్దకం, తరుచు విరోచనాలు, మలంలో లేదా మూత్రంలో రక్తం రావటం, దీర్ఘ కాలికంగా దగ్గు లేదా గొంతు బొంగురుపోవటం, రొమ్ములో గడ్డలు, మానని పుండ్లు తదితర లక్షణాలున్న వారికి ఈ శిబిరం ఎంతో ఉపయుక్తమని చెప్పారు. డాక్టర్ బి.స్రవంతి మాట్లాడూతూ కాన్సర్ గురించి అవగాహన పెంపొందించడానికి, దాని నివారణ, గుర్తింపును, చికిత్సను ప్రోత్సహించేందుకు ప్రతీ సంవత్సరం ఫిబ్రవరి 4న ప్రపంచ కేన్సర్ దినోత్సవం నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ప్రపంచవ్యాప్తంగా ఏటా కోటి మంది కేన్సర్‌తో మరణిస్తున్నారని, ఇది హెచ్‌ఐవి/ఎయిడ్స్, మలేరియా, క్షయవ్యాధి మరణాల కంటే ఎక్కువని ఆందోళన వెలిబుచ్చారు. సరైన అవగాహన ఉంటే మూడో వంతు కంటే ఎక్కువ కేన్సర్ కేసులను నివారించవచ్చని వివరించారు. సర్జికల్ అంకాలజిస్ట్ డాక్టర్ శ్రీనివాస అయ్యప్ప మాట్లాడుతూ దేశంలోని స్త్రీలలో రొమ్ము కేన్సర్, గర్భశయ కేన్సర్, పురుషుల్లో ఊపిరితిత్తుల కేన్సర్, కడుపు కేన్సర్, హెడ్ అండ్ నెక్ కేన్సర్, ప్రోస్టేట్ క్యాన్సర్ అధికంగా వస్తున్నాయని తెలిపారు. తొలిదశలో గుర్తించి సరైన చికిత్స అందిస్తే కొన్ని కేన్సర్లను నయం చేయవచ్చన్నారు.

జగనన్న కాలనీల రిజిస్ట్రేషన్లు వేగవంతం

ప్రజాశక్తి దుగ్గిరాల

జగనన్న కాలనీల రిజిస్ట్రేషన్ కోసం లబ్ధిదారులు బారులు తీరుతున్నారు. మండల వ్యాప్తంగా 14 లేఔట్లలో 2712 మంది లబ్ధి దారులు ఉండగా ఇంతవరకు 2512 మంది పేర్లు డిస్ప్లే అయినట్టు డిప్యూటీ తాసిల్దార్ యు రాజేష్ తెలిపారు. మిగిలిన పేర్లు రిజిస్ట్రేషన్లు జరిగిన కొద్దీ డిస్ప్లే అవుతాయన్నారు. మండల కేంద్రం దుగ్గిరాలలో అత్యధికంగా రెండు లేఔట్లలో 1100 మంది లబ్ధిదారులు ఉన్నారు. దుగ్గిరాల గ్రామానికి చెందిన వారే గాక రేవేంద్రపాడు మోరంపూడి, పేరుకలపూడి, చింతలపూడి గ్రామాల వారికి కూడా కొంతమందికి ఇక్కడే ఇళ్ల స్థలాలు కేటాయించారు. జనవరి 27వ తేదీ నుండి ఫిబ్రవరి 9వ తేదీ వరకు ఈ రిజిస్ట్రేషన్ ప్రక్రియ జరుగుతుంది. మండలంలోని కంతంరాజు కొండూరు గ్రామంలో 349 పెదపాలెం 290 ఈమని 229 చిలువూరు 201 పెనుమూలి 149 పే రుకలపూడి 87 శృంగారపురం 73 గొడవర్రు గ్రామాల్లో 60 మంది లబ్ధిదారులు ఉన్నారు. గ్రామాల సచివాలయాలలో విఆర్వోలు గ్రామ కార్యదర్శులు రిజిస్ట్రేషన్లు చేస్తున్నారు. ఆదివారం సాయంత్రం వరకు దుగ్గిరాలలో 568 మంది లబ్ధిదారులకు రిజిస్ట్రేషన్లు పూర్తి చేసినట్లు గ్రామ కార్యదర్శి ఎం శరత్ తెలిపారు. ఎన్నికల కోడ్ వచ్చే అవకాశం ఉన్నందున రిజిస్ట్రేషన్లు వేగవంతం చేస్తున్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఒకేసారి రిజిస్ట్రేషన్లు జరుగుతున్నందున సర్వర్ సక్రమంగా సహకరించడం లేదు.

జనసేన నాయకులకు డిఎస్సీ అభ్యర్థుల వినతి పత్రం

డీఎస్సీ అభ్యర్థులకు మద్దతివ్వండి

జనసేక కార్యాలయం వద్ద ఆందోళన - వినతి

ప్రజాశక్తి - మంగళగిరి

డీఎస్సీ అభ్యర్థులు సోమవారం రాష్ట్ర జనసేన కార్యాలయం వద్ద ఆందోళన చేపట్టారు. మెగా డీఎస్సీ పేరుతో జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం మోసం చేసిందని విమర్శించారు. జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వానికి వ్యతిరేకంగా ప్ల కార్డులు ప్రదర్శించారు. డీఎస్సీ అభ్యర్థుల తరపున జనసేన రాష్ట్ర అధ్యక్షులు పవన్ కళ్యాణ్ గళం ఇవ్వాలని కోరారు. ఈ మేరకు జనసేన రాష్ట్ర నాయకులు చిల్లపల్లి శ్రీనివాసరావుకు డిఎస్సీ అభ్యర్థులు వినతి పత్రం అందజేశారు.

శివాలయం పాలకమండలి సమావేశం

ప్రజాశక్తి తెనాలి

పెదకాకాని దుర్గా మల్లేశ్వర స్వామి ఆలయం ధర్మకర్తల మండలి సమావేశం సోమవారం జరిగింది. చైర్మన్ అమ్మిశెట్టి శివశంకరరావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో మహాశివరాత్రి కి భక్తుల సౌకర్యార్థం ఏర్పాటు చేయాల్సిన క్యూ లైన్లు, ప్రత్యేక పూజ ఏర్పాట్లు, రథోత్సవం, తెప్పోత్సవం వంటి వాటి నిర్వహణపై చర్చించి తీర్మానించినట్లు ఆలయ సహాయక కమిషనర్ ఎన్ శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. సమావేశంలో పాలకమండలి సభ్యులు జి మల్లేశ్వరరావు జి వెంకట్రావు సిహెచ్ అరుణ ఎం జ్యోతి పి లక్ష్మీనారాయణ వరప్రసాద్ ఎక్స్ ఆఫీసులో సభ్యులు పాల్గొన్నారు .

నేడు అరవిందాలో క్రీడోత్సవం ప్రారంభం

ప్రజాశక్తి-తాడేపల్లి రూరల్

విద్యార్థినీ, విద్యార్థులలో క్రీడా స్ఫూర్తిని నింపేందుకు , శరీర దారుఢ్యం, మానసిక ఉల్లాసం పెంపొందించేందుకు క్రీడలు దోహదపడతాయని అరవింద హైస్కూల్ ప్రిన్సిపల్ బి ఇంద్రాణి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. మంగళవారం ఉదయం 10 గంటలకు క్రీడా ఉత్సవం నిర్వహిస్తున్నట్లు ఆమె తెలిపారు. ముఖ్య అతిథిగా ఎపి రాష్ట్ర స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ వి వినోద్ కుమార్ పాల్గొంటారని తెలిపారు. ఈ క్రీడా ఉత్సవంలో విద్యార్థులతో వారి తల్లిదండ్రులు కూడా పాల్గొనాలని ఆమె కోరారు.

షాపుల వేలం పాటలో పాల్గొన్న పాటదారులు

దేవస్థానం షాపులకు వేలం

ప్రజాశక్తి-మంగళగిరి

మంగళగిరి పట్టణ పరిధిలోని రాజీవ్ గహకల్ప రోడ్ లో శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానము సంబంధించిన పది షాపులకు సోమవారం వేలం పాటలు దేవస్థానం అధికారులు నిర్వహించారు. 10 షాపులకు గాను 60 మంది పాల్గొన్నారు. హెచ్చు పాతదారులకు షాపులను కేటాయించారు. 10 షాపులకు గాను నెలకు లక్ష ఎనిమిది వేల రూపాయలు ఆదాయం దేవస్థానంకు వస్తుందని ఆలయ ఈవో ఏ రామకోటిరెడ్డి తెలిపారు.

కమాండెంట్ రత్నకు అభినందనలు

ప్రజాశక్తి మంగళగిరి

మంగళగిరిలో నూతనంగా ఏపీఎస్పీ కమాండెంట్ గా బాధ్యతలు చేపట్టిన వి రత్న , అడిషనల్ కమాండెంట్ రామకృష్ణలను సోమవారం స్థానిక ఏపీఎస్పీ పెన్షనర్స్ అసోసియేషన్ నాయకులు వారి కార్యాలయాలలో వేర్వేరుగా కలిసి శాలువాతో సత్కరించి, బోకే అందజేసి అభినందనలు తెలిపారు. అసోసియేషన్ అధ్యక్షులు తాటి కృష్ణారావు నాయుడు ప్రతినిధులు గోవర్ధనరావు, పావన రావు, శివ శంకర్ రెడ్డి, నాంచారయ్య తదితరులు అధికారులను కలిసి అభినందనలు తెలిపిన వారిలో ఉన్నారు.

కమిషనర్‌కు రెడ్‌క్రాస్ బృందం అభినందన

ప్రజాశక్తి తెనాలి

మున్సిపల్ కమిషనర్‌గా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన బి శేషన్నను ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ తెనాలి శాఖ బృందం మర్యాదపూర్వకంగా సోమవారం కలిసింది. కమిషనర్ కార్యాలయంలో ఆయనను ప్రత్యేకంగా అభినందించింది. రెడ్ క్రాస్ తరపున నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలను కమిషనర్‌కు వారు వివరించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ రెడ్ క్రాస్ నిర్వహిస్తు న్న సామాజిక సేవా కార్యక్రమాలకు తన వంతు సహకారం ఎప్పుడూ ఉంటుందన్నారని రెడ్ క్రాస్ తెనాలి శాఖ చైర్ పర్సన్ ముమ్మనేని భానుమతి తెలిపారు. కార్యక్రమంలో రెడ్ క్రాస్ వైస్ చైర్మన్ పెనుగొండ వెంకటే శ్వర్లు, కుర్రా శ్రీను, కోశాధికారి నాళం శ్రీమన్నారాయణ మూర్తి పాల్గొన్నారు.

తాడికొండ అసెంబ్లీ టిక్కెట్ కోసం దరఖాస్తు

ప్రజాశక్తి - తుళ్లూరు

తాడికొండ నియోజక వర్గ (ఎస్సీ రిజర్వుడు)అసెంబ్లీ స్థానానికి కాంగ్రెస్ తరపున పోటీ చేసేందుకు తనకు టిక్కెట్ కేటాయించాలని ఆపార్టీ ఎస్సీ విభాగం రాష్ట్ర కో ఆర్డినేటర్ మెండెం కోటేశ్వరరావు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు సోమవారం విజయవాడలోని కాంగ్రెస్స్ పార్టీ రాష్ట్ర కార్యాలయం ఆంధ్రరత్న భవన్‌లో పార్టీ ముఖ్య నాయకులకు దరఖాస్తు పత్రం అందజేశారు. తాడికొండ నియోజకవర్గం లోని తుళ్లూరు మండలం బోరుపాలెం గ్రామానికి చెందిన వాడినని, స్థానికత, పార్టీ పట్ల నిబద్ధత తదితర అంశాలను పరిగణనలోకి తీసుకొని ఎమ్మెల్యేగా పోటీ చేసేందుకు అవకాశం కల్పించాలని కోరారు.

సర్పంచ్‌ల 'చలో అసెంబ్లీకి' అనుమతి లేదు

ప్రజాశక్తి-గుంటూరు

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సర్పంచ్‌ల సంఘం నేడు తలపెట్టిన ఛలో అసెంబ్లీ కార్యక్రమానికి ఎలాంటి అనుమతులు లేవని, గుంటూరు జిల్లా ఎస్పీ తుషార్ డూడి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమాన్ని ఆసరా చేసుకొని కొన్ని అసాంఘిక శక్తులు శాంతిభద్రతలకు భంగం కలిగించే అవకాశం ఉందన్నారు. కావున శాంతి భద్రతల దృష్ట్యా అనుమతులు లేవన్నారు. గుంటూరు జిల్లా, తుళ్లూరు సబ్‌డివిజన్ పరిధిలో 30 యాక్ట్ పోలీసు చట్టం అమలులో ఉంటుందన్నారు.ఎవరైనా పోలీసు వారి ఆదేశాలను ధిక్కరించి ఈ కార్యక్రమంలో పాల్గొంటే వారిపై కఠిన చర్యలు ఉంటాయని ఎస్పీ పేర్కొన్నారు.

7,8 తేదీలలో నెహ్రూనికేతన్ స్వర్ణోత్సవాలు

ప్రజాశక్తి తెనాలి

వివరాలు వెల్లడిస్తున్న ఎండి మురళి కాంత్, ఇడి గీతా కాంత్

స్థానిక బోస్ రోడ్డులోని నెహ్రూ నికేతన్ విద్యాసంస్థల స్వర్ణోత్సవ వేడుకలు ఈనెల 7, 8 తేదీలలో నిర్వహించనున్నట్లు విద్యాసంస్థల మేనేజింగ్ డైరెక్టర్ మురళీకాంత్ దాసరి, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ గీతాకాంత్ సోమవారం వెల్లడించారు. విద్యా సంసలు స్థాపించి 50 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా వేడుకలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. 7న సాయంత్రం జరిగే కార్యక్రమాలలో ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య రాజశేఖర్ పట్టేటి, గౌరవ అతిథిగా శాసనసభ్యులు అన్నా బత్తుని శివకుమార్ పాల్గొంటారని, అలాగే 8న జరిగే వేడుకలలో ముఖ్యఅతిథిగా రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ డాక్టర్ కె మన్మధరావు, గౌరవ అతిథిగా దక్షిణ భారతదేశ లీడ్ స్కూల్ జోనల్ అకాడమీ ఎక్సెన్స్ డైరెక్టర్ లోలుక్ పాల్గొంటారన్నారు. పాఠశాల విద్యార్థులు పలు సాంస్కృతిక కార్యక్రమాలతో అలరించనున్నట్లు వెల్లడించారు.

ప్రచార కరపత్రాన్ని ఆవిష్కరిస్తున్న దళిత సంఘం నాయకులు

10న కనపర్తి ఏసురత్నం సంస్మరణ సభ

ప్రజాశక్తి-కొల్లిపర

ప్రతిఘటన ఉద్యమ దళిత సారథి కనపర్తి ఏసురత్నం సంస్మరణ సభ ఈనెల 10వ తేదీ సాయంత్రం నాలుగు గంటలకు గుంటూరు ఏసి కళాశాల ఆవరణలోని జేడీసీఎల్ హాల్ నందు జరుగునని బుద్ధిష్ట్ సొసైటీ ఆఫ్ ఇండియా కార్యదర్శి ఎంద్రపాటి అశోక్ కుమార్ తెలిపారు. సోమ వారం కార్యక్రమానికి సంబంధించిన ప్రచార కరపత్రాన్ని స్థానిక అంబేద్కర్ విగ్రహం వద్ద ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అశోక్ కుమార్ మాట్లాడుతూ ఈ కార్యక్రమంలో ఓపెన్ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ఆచార్య గుజ్జర్లమూడి కృపాచారి ఆచార్య నాగార్జున యూనివర్సిటీ ప్రిన్సిపల్ ప్రొఫెసర్ డాక్టర్ చల్లపల్లి స్వరూప రాణి, రిటైర్డ్ ఐఆర్ఎస్ అధికారి మచిలీపట్నం పోర్టు ఎండి మేకతోటి దయాసాగర్, జిల్లా పరిషత్ చైర్ పర్సన్ కత్తెర హెన్రీ క్రిష్టినా, శాసనసభ్యులు అన్నా బత్తుని శివకుమార్ తదితరులు పాల్గొంటారని తెలిపారు.

విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న కొసనం శ్రీనివాసరావు

వైసిపి మంగళగిరి అసెంబ్లీ సీటు

పద్మశాలి సామాజిక తరగతికివ్వాలి

కొసనం శ్రీనివాసరావు - 11న పార్టీ కార్యాలయం ప్రారంభం

ప్రజాశక్తి - మంగళగిరి

సామాజిక తరగతి ప్రాతిపదికన ఇచ్చే అసెంబ్లీ సీట్లు పూర్తిగా వారికే ఇవ్వాలని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, పద్మశాలి క్షత్రియ పరిషత్ వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు, హైకోర్టు సీనియర్ న్యాయవాది కొసనం శ్రీనివాసరావు డిమాండ్ చేశారు. మంగళగిరి నగరంలోని ప్రెస్ క్లబ్ లో సోమవారం జరిగిన మీడియా సమావేశంలో కొసనం మాట్లాడుతూ కులాంతర వివాహాలు చేసుకున్న వారు కులం ప్రాతిపదికన ఇచ్చే అసెంబ్లీ సీట్లు పొందటానికి అర్హులు కాదన్నారు. సామాజిక న్యాయం చేయాలంటే కుటుంబ సభ్యులు అందరూ అదే కులానికి చెందినవారుగా ఉన్న కుటుంబంలోని వ్యక్తికి మాత్రమే ఎమ్మెల్యే సీటు ఇవ్వాలని శ్రీనివాసరావు కోరారు. గంజి చిరంజీవిని నియోజకవర్గ ఇన్చార్జి నుండి తక్షణమే తొలగించాలని శ్రీనివాసరావు డిమాండ్ చేశారు. సామాజిక న్యాయం ప్రకారం కులం ప్రాతిపదిక్కిన ఇస్తున్న వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే టికెట్‌ను పద్మశాలి సామాజిక తరగతికి ఇవ్వాలన్నారు. తనకు వైసిపి మంగళగిరి అసెంబ్లీ సీటు కేటాయించాలని కోరుతూ 11వ తేదీ నగరంలోని పార్క్ రోడ్ లో ఎన్నికల కార్యాలయం ప్రారంభోత్సవం చేసి ఎన్నికల ప్రచారం ప్రారంభిస్తున్నట్లు కొసనం శ్రీనివాసరావు వెల్లడించారు. ఎమ్మెల్యేగా పోటీ చేయడానికి తనకు అన్నీ అర్హతలు ఉన్నాయని నియోజక వర్గంలో పార్టీ నాయకుల, కార్యకర్తల అభిమానుల, సంపూర్ణ మద్దతు ఉందని అన్నారు. మీడియా సమావేశంలో న్యాయవాదులు బ్రహ్మేంద్ర రెడ్డి, పొత్తూరి రమణ, కుమ్మరి కుంట ప్రేమ్ కుమార్, గోలి కోట శ్రీనివాసరావు పాల్గొన్నారు.

స్పందనకు సమస్యల వెల్లువ

గుంటూరు కలెక్టరేట్‌లో 220 అర్జీలు స్వీకరించిన అధికారులు

ప్రజాశక్తి-గుంటూరు

స్పందనలో ప్రజల నుండి అందిన ఫిర్యాదులు నిర్ణీత గడువులోపు పరిష్కరించాలని జిల్లా సంయుక్త కలెక్టర్ జి.రాజకుమారి జిల్లా అధికారుల్ని ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని ఎస్.ఆర్.శంకరన్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక స్పందన కార్యక్రమంలో జేసీ రాజకుమారి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు కె.స్వాతి , లక్ష్మీకుమారి, రవీంద్రరావు వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల నుండి 220 అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా జేసీ మాట్లాడుతూ పరిష్కరించిన ఫిర్యాదులు తిరిగి రీఓపెన్ కాకుండా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. రీఓపెన్ అయిన పిటీషన్లను క్షుణ్ణంగా పరిశీలించి వెంటనే సంబంధిత అధికారులు పరిష్కరించాలని ఆదేశించారు. కార్యక్రమంలో డిఆర్‌డిఎ పీడీ హరిహరనాథ్, హౌసింగ్ పీడీ వేణుగోపాల్, ఎస్సీ వెల్ఫేర్ డిడి మధుసూదనరావు తదితరులు పాల్గొన్నారు.

అర్జీలు స్వీకరిస్తున్న జేసీ రాజకుమారి తదితరులు

బాధ్యతలు స్వీకరించిన డిఆర్ఓ పెద్ది రోజా

ప్రజాశక్తి-గుంటూరు

బదిలీపై గుంటూరు జిల్లా రెవెన్యూ అధికారిగా నియమితులైన పెద్ది రోజా సోమవారం ఉదయం కలెక్టరేట్‌లోని డిఆర్ఓ ఛాంబర్‌లో బాధ్యతలు స్వీకరించారు. అనంతరం పెద్ది రోజా జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి, జిల్లా సంయుక్త కలెక్టర్ జి.రాజకుమారిని మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాలు అందజేశారు.

కలెక్టర్‌కు పుష్పగుచ్ఛం అందచేస్తున్న డిఆర్ఓ రోజా

విధుల్లోకి జిఎంసి నూతన అదనపు కమిషనర్

ప్రజాశక్తి - గుంటూరు

గుంటూరు నగరపాలక సంస్థ అదనపు కమిషనర్‌గా కె.రాజ్యలక్ష్మి సోమవారం విధులు చేపట్టారు. రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల చేపట్టిన డిప్యూటీ కలెక్టర్ల బదిలీలో భాగంగా మచిలీపట్నం అర్బన్ డెవలప్మెంట్ అథారిటి వీసీగా పనిచేస్తున్న రాజ్యలక్ష్మిని గుంటూరు నగరపాలక సంస్థకు బదిలీ చేశారు. ఇప్పటి వరకూ ఇక్కడ పని చేసిన లక్ష్మిశివజ్యోతి ఒఎన్‌జిసి, ఆర్ఓ, గోపాలపురానికి బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా కమిషనర్ కీర్తి చేకూరిని నూతన అదనపు కమిషనర్ రాజ్యలక్ష్మి సోమవారం కమిషనర్ చాంబర్‌లో మర్యాదపూర్వకంగా కలిశారు.

కమిషనర్‌కు మొక్కను అందిస్తున్న నూతన అదనపు కమిషనర్ రాజ్యలక్ష్మి

ఆర్‌విఆర్‌లో సాంకేతిక పోటీలు ప్రారంభం

ప్రజాశక్తి - గుంటూరు

సాంకేతిక రంగంలో వస్తున్న మార్పులకు అనుగుణంగా ఆవిష్కరణలు చేస్తూ, అందులో ఎదురయ్యే సవాళ్లను అధిగమించేందుకు విద్యార్థులు సిద్ధంగా ఉండాలని ఆర్‌విఆర్ అండ్ జెసి ఇంజినీరింగ్ కాలేజీ అధ్యక్షులు డాక్టర్ రాయపాటి శ్రీనివాస్ అన్నారు. టెక్నిజెన్ పేరుతో చౌడవరంలోని ఆర్‌విఆర్ అండ్ జెసి ఇంజినీరింగ్ కాలేజీ కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజినీరింగ్ విభాగంలో ఎసిఎం స్టూడెంట్ చాప్టర్ ఆధ్వర్యంలో రెండ్రోజులపాటు నిర్వహించే రాష్ట్రస్థాయిలో సాంకేతిక పోటీలు సోమవారం ప్రారంభమయ్యాయి. విద్యార్థుల్లో విజ్ఞానాన్ని పెంచడానికి, ఉద్యోగావకాశాలు పొందడానికి ఇలాంటి పోటీలు దోహదపడతాయని కాలేజీ సెక్రటరీ - కరెస్పాండెంట్ రాయపాటి గోపాలకష్ణ, ట్రెజరర్ డాక్టర్ కొండబోలు కష్ణప్రసాద్ చెప్పారు. ప్రిన్సిపాల్ డాక్టర్ కొల్లా శ్రీనివాస్ మాట్లాడుతూ పోటీల్లో వివిధ కళాశాలల నుండి 1,500 మందికి పైగా విద్యార్థులు పాల్గొన్నారని, తొలి రోజు జరిగే సి, జావా, పైథాన్ విభాగాల్లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారని అన్నారు. కార్యక్రమంలో కళాశాల అకడమిక్ అండ్ ఆర్ అండ్ డి డైరెక్టర్ డాక్టర్ కె.రవీంద్ర, కాలేజీ డైరెక్టర్ ఫైనాన్స్ - అడ్మినిస్ట్రేషన్ డాక్టర్ ఎన్.వి. శ్రీనివాసరావు, సిఎస్ఇ విభాగాధిపతి, ఎసిఎం స్టూడెంట్ చాప్టర్ కన్వీనర్ డాక్టర్ శ్రీలత, కో-ఆర్డినేటర్ డాక్టర్ ఎ.శ్రీనగేష్ పాల్గొన్నారు.

జ్యోతి ప్రజ్వలన ద్వారా పోటీలను ప్రారంభిస్తున్న అతిథులు

మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

మధ్యాహ్న భోజన పథకం కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలని మధ్యాహ్న భోజన కార్మికుల యూనియన్(సిఐటియు) ఆధ్వర్యంలో స్పందనలో అర్జీ అందచేశారు. ఈ సందర్భంగా యూనియన్ జిల్లా గౌరవాధ్యక్షులు దండా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ జగన్మోహన్‌రెడ్డి పాదయాత్రలో మధ్యాహ్న భోజన కార్మికులకు రూ.10వేలు వేతనం ఇస్తామని చేసిన వాగ్ధానం అమలు చేయాలని కోరారు. వేతనాలు ప్రతి నెలా క్రమం తప్పకుండా ఇవ్వాలని, పెరుగుతున్న ధరలకు అనుగుణంగా చార్జీలు పెంచాలన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వానికి ఈ పథకానికి బడ్జెట్‌లో నిధులు కోత విధించటం ప్రమాదకరమని చెప్పారు. దీని వల్ల బడి మానేసే పిల్లల సంఖ్య పెరిగే అవకాశం ఉందన్నారు. మధ్యాహ్న భోజన కార్మికులకు గ్రూప్ ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని, రాజకీయ వేధింపులు ఆపాలని, పథకాన్ని ప్రైవేటు వ్యక్తులకు అప్పగించొద్దని, బకాయిలు చెల్లించాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు షమీ, ద్రాక్షావలి, కమలాబాయి, రెడ్డమ్మ తదితరులు పాల్గొన్నారు.

కోవెలమూడిలో తాగునీటి సమస్యను పరిష్కరించాలి

గ్రామంలో వార్డు మెంబర్లు సహకరించక అభివృద్ధి పనులు, అత్యవసర పనులు నిలిచిపోయా యని, తక్షణమే జిల్లా అధికారులు స్పందించి సమస్య పరిష్కరించాలని వట్టిచెరుకూరు మండలం, కోవెలమూడి సర్పంచ్ భర్త, ఆలా శ్రీనివాసరావు గ్రామస్తులు స్పందనలో ఫిర్యాదు చేశారు. ఇటీవల గ్రామంలో త్రాగునీటి మోటార్లు తగులబడ్డాయని, కొత్తవి ఏర్పాటు చేయటానికి అవసరమైన తీర్మానం చేయకుండా వార్డు సభ్యులు అడ్డుకుంటున్నారన్నారు. బడ్జెట్‌ను కూడా ఇంత వరకూ ఆమోదం తెలపలేదన్నారు. ఈ విషయాన్ని అధికారుల దృష్టికి తీసుకెళ్లినా సమస్య పరిష్కారం కాలేదన్నారు. తాగునీరు లేక ప్రజలు, వలస వచ్చిన కూలీలు ఇబ్బంది పడుతున్నారని కావున సమస్య పరిష్కరించాలని కోరారు.

పేదల స్థలాల రిజిస్ట్రేషన్లలో సమస్యలు పరిష్కరించాలి

ఎస్సీ, ఎస్టీ, బిసిలు, మైనార్టీలకు ప్రభుత్వం ఇచ్చిన భూముల రిజిస్ట్రేషన్‌లో ఉన్న సమస్యలను పరిష్కరించాలని వివిధ దళిత, ప్రజా సంఘాల నాయకులు స్పందనలో అర్జీ ఇచ్చారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ ప్రభుత్వాలు పేదలకు 1975, 1985, 1996, 2000 సంవత్సరాల్లో నివాస స్థలాలు మంజూరు చేశాయన్నారు. 1985 వరకూ 5 సెంట్లు, ఆ తర్వాత 3 సెంట్లు ఇచ్చారన్నారు. అయితే ప్రస్తుత జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం వందగజాలలోపు నివాస స్థలాలను మాత్రమే రిజిస్ట్రేషన్‌కు అనుమతి ఇచ్చిందన్నారు. కావున ఎస్సీ, ఎస్టీలకు ఇచ్చిన మొత్తం భూమికీ రిజిస్ట్రేషన్‌కు అవకాశం కల్పించాలని కోరారు. అలాగే పలు చోట్ల ఎస్సీ, ఎస్టీల స్థలాలు గ్రామ కంఠాలలో కలిపారని, వాటిని వారి వారసులకు కేటాయించటానికి అవకాశం ఇవ్వాలని కోరారు. అర్జీ ఇచ్చిన వారిలో కె.బాబురావు, వి.ముత్తయ్య, పి.ప్రకాష్, ఎన్.నీలాంబరం, జి.ప్రభుదాసు, ఎన్.బ్రహ్మయ్య, సురేష్ తదితరులు ఉన్నారు.

తొలగించిన ఆర్‌పిని విధుల్లోకి తీసుకోవాలి

అక్రమంగా విధుల నుండి తొలగించిన మెప్మా ఆర్‌పి చేరెడ్డి రాజేశ్వరిని తిరిగి విధుల్లోకి తీసుకోవాలని జిల్లా ఆర్‌పి ఉద్యోగుల యూనియన్ జిల్లా గౌరవాధ్యక్షులు దండా లక్ష్మీనారాయణ కోరారు. ఈ మేరకు స్పందనలో అర్జీ అందచేశారు. స్థానిక 14వ వార్డు, డిఎస్ నగర్‌కు చెందిన కార్పొరేటర్ ఆర్పీలను బెదిరిస్తూ, బ్లాక్‌మెయిల్ చేస్తూ ఎటిఎంలు వాడుకుంటున్నారని ఆరోపించారు. కార్పొరేటర్ అడిగిన లక్ష రూపాయాలు ఇవ్వనందుకు అధికారులపై ఒత్తిడి తెచ్చి, ఆర్‌పిని విధుల నుండి తొలగించారని, తక్షణమే ఆమెను విధుల్లోకి తీసుకోవాలని, లేనిచో ఆందోళన చేపడతామని హెచ్చరించారు.

సబ్ కలెక్టర్ స్పందనలో 9 అర్జీలు

ప్రజాశక్తి తెనాలి

ప్రజా సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన స్పందన కార్యక్రమంలో వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజలు సమస్యలపై అర్జీలు సమర్పించారు. మొత్తం తొమ్మిది అర్జీలు స్పందనలో నమోదైనట్లు సబ్ కలెక్టర్ ప్రఖర్ జైన్ తెలిపారు. వాటిలో ప్రధానంగా రెవెన్యూ శాఖకు సంబంధించి ఐదు, పోలీస్ శాఖకు సంబంధించి మూడు, పురపాలక సంఘ పరిధిలో సమస్యపై ఒక అర్జీ నమోదయిందని తెలిపారు. అర్జీలు పరిష్కారం నిమిత్తం వాటిని సంబంధిత అధికారులకు పంపుతున్నామని సబ్‌కలెక్టర్ తెలిపారు.

జిఎంసి స్పందనకు 40 అర్జీలు

ప్రజాశక్తి-గుంటూరు : స్పందనకు అందే ఫిర్యాదులు, ఆర్జీలను నిర్దేశిత గడువులోగా పరిష్కారం జరిగేలా విభాగాధిపతులు, నోడల్ అధికారులు చొరవ చూపాలని నగర కమిషనర్ కీర్తి చేకూరి తెలిపారు. సోమవారం నగరపాలక సంస్థ కౌన్సిల్ హాల్లో స్పందన నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ తొలుత గత వారం స్పందనలో అందిన ఆర్జీల పరిష్కారంపై సమీక్షించి, స్పందన అర్జీలను విభాగాదిపతే నేరుగా పరిశీలించి పరిష్కరించాలని, సిబ్బంది నిర్లక్ష్యం ఉంటే చర్యలకు సిఫార్స్ చేయాలని ఆదేశించారు.అనంతరం ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. వాటిల్లో పట్టణ ప్రణాళిక విభాగం 15, ఇంజినీరింగ్ విభాగం 9, రెవెన్యూ విభాగం 6, ప్రజారోగ్య విభాగం 6, ఉపా సెల్ విభాగం 4 ఫిర్యాదులు మొత్తం 40 ఫిర్యాదులు అందాయని అధికారులు తెలిపారు. కార్యక్రమ ంలో అదనపు కమిషనర్ కె.లక్ష్మీ శివజ్యోతి, డిప్యూటీ కమిషనర్ టి.వెంకట కష్ణయ్య, ఎస్ఈ (ఎఫ్ఏసి) సుందర్రామిరెడ్డి, సిటి ప్లానర్ ప్రదీప్ కుమార్, సిఎంఓహెచ్ డాక్టర్ డి.ఆషా, ఎంహెచ్ఓ(ఎఫ్ఏసి) మధుసూదన్ పాల్గొన్నారు.

సమ్మెకాలం జీతం చెల్లించాలి

ఇటీవల మున్సిపల్ కార్మికులు సమస్యల పరిష్కారం కోసం చేపట్టిన 16 రోజుల సమ్మె కాలానికి జీతం ఇవ్వాలని ది గుంటూరు జిల్లా మున్సిపల్ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) నాయకులు స్పందనలో కమిషనర్‌కు అర్జీ అందచేశారు. ఈ సందర్భంగా యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి బి.ముత్యాలరావు, ఇంజినీరింగ్ విభాగం కన్వీనర్ పి.శ్రీనివాసరావు మాట్లాడుతూ సమ్మెకాలం జీతం చెల్లించేందుకు రాష్ట్ర ప్రభుత్వం అంగీకరిస్తూ జీఓ జారీ చేయటం జరిగిందని తెలియజేశారు.ఈ సందర్భంగా కమిషనర్ స్పందిస్తూ సమ్మెకాలం జీతం చెల్లింపునకు చర్యలు తీసుకోవాలని అధికారుల్ని ఆదేశించారు. అలాగే హెడ్ వాటర్ వర్క్సులో పనిచేస్తున్న ఔట్‌సోర్సింగ్ కార్మికులకు జీతాల చెల్లింపులో నాలుగు నెలల నుండి జరుగుతున్న జాప్యాన్ని నివారించాలని, సంగం జాగర్లమూడి, తక్కెళ్లపాడు, మంగళగిరి, ఉండవల్లి పంప్‌హౌస్‌లో పనిచేస్తున్న 94 మంది కార్మికులకు గత నాలుగు నెలలుగా ఈ సమస్య ఉందన్నారు. జిఎంసి ఆధ్వర్యంలో వివిధ ఆఫీసులు, పార్కులు, వెహికిల్‌షెడ్ తదితర చోట్ల పనిచేస్తున్న సెక్యూరిటీ గార్డులకు ప్రతి సంవత్సరం మాదిరిగానే యూనిఫారం ఇవ్వాలని, కార్మికులకు రక్షణ పరికరాలు, రెయిన్‌కోట్లు, బూట్లు ఇవ్వాలని కోరగా, సంబంధిత అధికారులకు కమిషనర్ తగు ఆదేశాలు ఇచ్చారు. .

అర్జీ అందచేస్తున్న మున్సిపల్ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ నాయకులు